ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 39 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | గురువారం 16 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 39 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | THU 16 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

- నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన
- శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి
- రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న మోదీ



**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ గురువారం చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని, దానికి నిదర్శనమే ఇటీవలి గూగుల్ ఒప్పందమని ఆయన అన్నారు.ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ ప్రత్యేక చొరవతోనే గూగుల్ సంస్థ రాష్ట్రానికి ఏఐ డేటా హబ్

వివరాలు 2లో..

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- గూగుల్‌తో పాటు అదీ ముఖ్యమే: మంగళగిరిలో నారా లోకేశ్
- టాటా హిటాచీ డీలర్‌షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి
- అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య
- మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామన్న మంత్రి
- గూగుల్ తో పాటు డీలర్ షిప్‌లు కూడా ముఖ్యమేనన్న లోకేశ్






**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. "ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్‌కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకు వచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్‌ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స్‌కవేటర్స్‌ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసేవారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎకోసిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చాను. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయాను. నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నాను. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను" అని లోకేశ్ అన్నారు.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని తనను చాలామంది కోరారని, అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పానని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. 53 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరానని,

వివరాలు 2లో..




## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి
- దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు
- ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ

వివరాలు 2లో..

## మాకు భారత్ సాయం కావాలి..

### అమెరికా ఆర్థిక మంత్రి



వివరాలు 2లో..

- అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు
- ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనన్న స్కాట్ బెసెంట్
- అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా మాత్రం ఆర్థిక యుద్ధం చేస్తోందని ఫైర్

## లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం.. నా ఫోన్ మీరే చెక్ చేసుకోండి:

### సీఎంకు జోగి రమేశ్ సవాల్



- నకిలీ మద్యం కేసు నిందితుడితో వాట్సాప్ చాట్‌పై జోగి రమేశ్ స్పందన
- ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్
- తన ఫోన్‌ను సీఎం, లోకేశ్‌కే ఇస్తానన్న మాజీ మంత్రి

వివరాలు 2లో..

## డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్ కు తెలుసా?

- నకిలీ మద్యం కేసులో సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
- డేటా సెంటర్‌పై మాజీ మంత్రి అమర్‌నాథ్‌తో చర్చకు లోకేశ్ సిద్ధమా అని సవాల్
- వైసీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేశామన్న భరత్



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో కలకలం రేపుతున్న నకిలీ మద్యం వ్యవహారంపై వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ కేసు పై ప్రత్యేక దర్యాప్తు బృందం

వివరాలు 2లో..

## పండగ ఆఫర్లతో సైబర్ వల..

### ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!



- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ
- ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడు రూ.1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి

వివరాలు 2లో..

## రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం..

# గుంటూరులో దారుణం

- బోగీలో ఒంటరిగా ఉన్న తనను కత్తితో బెదిరించి రేప్ చేశాడని వెల్లడి
- గుంటూరు, పెద్దకూరపాడు స్టేషన్ల మధ్య ఘటన
- చర్లపల్లి చేరుకున్నాక రైల్వే పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు




**పెన్ పవర్ డెస్క్:** రైలు ప్రయాణంలో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బోగీలో బాధితురాలు తప్ప ఎవరూ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న దుండగుడు.. కత్తితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు బాధితురాలి డబ్బు, నగలు ఎత్తుకెళ్లాడు. ఏపీలోని రాజమహేంద్రవరం

వివరాలు 2లో..

## నకిలీ మద్యంపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం

- 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో సరికొత్త యాప్ ప్రారంభం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా యాప్ ఆవిష్కరణ
- మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్‌తో గుర్తింపు
- కొన్నది అసలు మద్యమో, నకిలీదో వెంటనే తెలిసిపోతుంది



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. కల్తీ మద్యాన్ని గుర్తించి, దాని బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో ఒక సరికొత్త మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులే స్వయంగా తాము కొనుగోలు చేసిన మద్యం అసలైనదో

వివరాలు 2లో..

## వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది



- గూగుల్ ఏపీకి వస్తే వైసీపీ ఏడవటం బాధాకరమన్న ఎమ్మెల్యే
- గూగుల్ టేక్ అవుట్ ద్వారా సమాచారం సేకరిస్తారనే భయం ఉందేమోనని ఎద్దేవా
- గూగుల్ ఏపీకి గేమ్ ఛేంజర్ అన్న యార్లగడ్డ వెంకట్రావు

వివరాలు 2లో..



## 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- అంతరిక్ష రంగ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
- 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తామన్న ఇస్రో చీఫ్
- దేశంలో ఇప్పుడు 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పని చేస్తున్నాయన్న ఇస్రో చీఫ్

**పెన్ పవర్ డెస్క్:**వికసిత భారత్‌కు సూచికగా 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో చీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

తనను ఏకంగా 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సహచర మంత్రులు.. ఇలా ఎవరైనా మంగళగిరి కోసం పని అంటే కాదని చెప్పేవారు లేరని అన్నారు.ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బుల్డోజర్‌ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను మంగళగిరిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తానని, గూగుల్ ఎంత ముఖ్యమో ఈ డీలర్ షిప్ కూడా తనకు అంతే ముఖ్యమని అన్నారు.

### గూగుల్‌తో పాటు డీలర్‌షిప్?లు కూడా ముఖ్యమే

"డీలర్‌షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్‌కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబుని చూసే నేను ఇది నేర్చుకున్నాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్‌షిప్‌ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకోసిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్‌షిప్‌లను కూడా మంగళగిరి ఏర్పాటు చేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నాను. లక్ష్మీ గ్రూప్‌ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ అన్నారు.

### దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటానని, దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని లోకేశ్ అన్నారు. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉందని, అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యమని లోకేశ్ చెప్పారు. అనంతరం ఎక్స్‌కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె. జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె. వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం వెనుక ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని ఆయన గుర్తుచేశారు.గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వాటిని సరిదిద్దడానికే చాలా సమయం పట్టిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.రేపటి పర్యటనలో ప్రధాని మోదీ రూ.13 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. కర్నూలులో జరిగే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమిలోని మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- మొదటి పేజి తరువాయి

వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు.2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికాబద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు.కొన్నేళ్ల క్రితం అంతరిక్ష రంగంలో రెండు లేదా మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ వెల్లడించారు. వ్యవసాయం మొదలు వాహన పర్యవేక్షణ వరకు ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఈ ప్రయోగాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

# రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం.. గుంటూరులో దారుణం

- మొదటి పేజి తరువాయి

సంత్రగచి స్పెషల్ ట్రైన్ లో ఈ దారుణం చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చర్లపల్లి వెళ్లేందుకు బాధిత మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి స్పెషల్ ఎక్కింది.రైలు గుంటూరు దాటిన తర్వాత ఆ బోగీలో తను తప్ప ఎవరూ లేరని, ఇంతలోనే 40 సంవత్సరాల వయస్సున్న దుండగుడు బోగీలోకి వచ్చాడని తెలిపింది. తాను ఒంటరిగా ఉండడాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు.. కత్తితో బెదిరించి తనపై అఘాయిత్యం చేశాడని తెలిపింది. రైలు గుంటూరు, పెద్దకూరపాడు మధ్య ప్రయాణిస్తుండగా ఈ దారుణానికి పాల్పడ్డాడని చెప్పింది. అనంతరం, తన హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కుని పెద్దకూరపాడు స్టేషన్ లో రైలు ఆగగానే దిగిపోయాడని తెలిపింది. చర్లపల్లికి చేరుకున్నాక బాధితురాలు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.

# వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది

వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కోడిగుడ్డును తీసుకువస్తే, టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "గత మూడు రోజులుగా వైసీపీ నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఏమాత్రం స్పష్టంగా మాట్లాడటం లేదు. వారి మాటలను ఒకసారి శాంతంగా చూసి, రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అక్టోబర్ 14, 2025 ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రాత్మక రోజు" అని అన్నారు.గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ హబ్‌ని విశాఖలో స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆయన తెలిపారు. మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ. 3,22,000 కోట్లు ఉంటే, సగటున ప్రతి సంవత్సరం రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుంటే ఐదేళ్లలో ఇది రూ. 32,000 కోట్లు వంటి పెద్ద అంకెలకు చేరుతుందని అన్నారు. ఇలాంటి పెట్టుబడిని దేశంలో మొట్టమొదటిసారిగా గొప్ప స్థాయిలో ఆకర్షించడం విషయంలో కొందరు విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని ప్రశ్నించారు.

దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, ఇలాంటి గూగుల్ డేటా హబ్ ఆంధ్రకు వెళ్లిందేంటని చాలా రాష్ట్రాలు బాధపడుతున్నాయని ఆయన అన్నారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందని వైసీపీ విమర్శించడం బాధాకరమని అన్నారు. "మనకి ఏదైనా తెలియకపోతే గూగుల్ చేస్తాం. డేటా ఇస్తే తీసుకుంటాం. అటువంటి గూగుల్ మన రాష్ట్రానికి వస్తే ఊరు, పేరు లేని కంపెనీ వచ్చినట్లుగా ఎందుకు మాట్లాడుతున్నారు? 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి దేశంలో మొట్టమొదటిసారిగా వచ్చింది" అని అన్నారు.

లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే, దానిని ఎలా అడ్డుకోవాలనే దుష్ట ప్రయత్నాలే వైసీపీలో కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తే మీకు మనుగడ ఉండదనే అనుమానంతో మీరు ఇలా మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో 15 మిలియన్ డాలర్లు పెట్టుబడి వచ్చినప్పుడు మీరు నోరు మూసుకుని, 'వెల్‌కమ్ టూ ఏపీ గూగుల్' అని బోర్డు చూపిస్తే ప్రజలు సంతోషించేవారిని వెంకట్రావు అన్నారు. దానికి బదులుగా కాకి గోల చేస్తున్నారని విమర్శించారు.

### గూగుల్‌పై ఆ కోపం ఉందా?

అభివృద్ధి చెందటం మీకు ఇష్టం లేదా, లేక కడప మాజీ ఎంపీ కేసులో గూగుల్ టెక్ అవుట్ ద్వారా సమాచారం సేకరిస్తారనే భయంతో గూగుల్‌పై మీకేమైనా కోపం ఉందా? అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రాష్ట్రానికి గూగుల్ సంస్థ వస్తుందంటే గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉందని, కానీ వైసీపీ చేసే విమర్శలను చూస్తుంటే మీకు టెక్నాలజీ అర్థం కావట్లేదని భావిస్తున్నామని అన్నారు. మీకు టెక్నాలజీ తెలిస్తే మంగళవారం గూగుల్ క్లౌడ్‌లో ఏపీ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడాన్ని స్వాగతించేవారని అన్నారు. అలాగే డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త శకం నిన్నటి నుంచే ప్రారంభమైందని అన్నారు.గూగుల్ రోజువారి ఆదాయం 1.07 బ్రిలియన్ డాలర్లు అని, అలాంటి సంస్థ ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తే దేశవ్యాప్తంగా 'గూగుల్ ఏపీ' ట్రెండింగ్ అయిందని, కానీ వైసీపీ వారికి మాత్రం ఇది అర్థం కావట్లేదని విమర్శించారు. ఇది ఏదో విండ్ పవర్ ప్రాజెక్టులాగా అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఎక్కడో భూమి విలువ తక్కువ ఉన్న దగ్గరకు వెళ్లి విండ్ పవర్ పెట్టినట్లుగా డేటా సెంటర్ పెడుతున్నట్లు వారు భావిస్తున్నారేమోనని చురక అంటించారు. అతి తక్కువ వయస్సు గల రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ఉందని, అక్కడ పెట్టిన పెట్టుబడి కేవలం 4.4 బిలియన్లు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. కానీ 48,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏడబ్ల్యూఎస్ మహారాష్ట్రను తీసుకుంటే 8.3 బిలియన్ల పెట్టుబడి పెడితే 81,300 ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. అలాంటిది తన ప్రాజెక్టుకు 15 బిలియన్ డాలర్లు గూగుల్ కంపెనీ పెడుతుందంటే 1.5 నుంచి 1.9 లక్షల ఉద్యోగాలు వస్తాయని అర్థం చేసుకోవాలని అన్నారు. ఒక డేటా సెంటర్ వల్ల 3 నుంచి 6 రేట్లు పరోక్షంగా ఉద్యోగాలు కల్పించే పరిస్థితి ఐటీలో పని చేసే ఎవరికైనా తెలుస్తుందని అన్నారు.

### గూగుల్ హబ్ గేమ్ ఛేంజర్

విశాఖలో గూగుల్ హబ్ రావాటం వల్ల అభివృద్ధి జరుగుతుందని, ఏపీకి గూగుల్ గేమ్ చేంజర్‌గా మారబోతుందని అన్నారు. 1998లో చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తెచ్చినప్పుడు కేవలం 20 నుండి 25 మంది ఉద్యోగులు ఉండేవారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా 25 వేల ఉద్యోగాలు ఉంటే, హైదరాబాద్ మైక్రోసాఫ్ట్‌లోనే 10 వేల ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. మైక్రోసాఫ్ట్ వచ్చాక హైదరాబాద్‌కు పలు దిగ్గజ కంపెనీలు వరుస కట్టాయని గుర్తు చేశారు. ఇప్పుడు దాదాపు 1500 దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా తెలంగాణ ముందుకు సాగుతుందంటే అందుకు హైదరాబాద్ కారణమని వ్యాఖ్యానించారు. నాడు చంద్రబాబు నాటిన మొక్క ఈరోజు మహావృక్షమై నడిపిస్తోందని అన్నారు.అదేవిధంగా నేడు ఏపీకి గూగుల్ వచ్చిన తరువాత ఏఐ హబ్ కూడా వచ్చే అవకాశం ఉందని అన్నారు. మాజీ ఐటీ శాఖ మంత్రి కోడిగుడ్లు గురించి చెప్పే పరిస్థితిలో ఉన్నారంటే గత ఐదేళ్ల కాలంలో వైసీపీ రాష్ట్రంలో చేసిందేమిటో అర్థం అవుతోందని వ్యాఖ్యానించారు. వైసీపీ గూగుల్ కంపెనీ రాకను వ్యతిరేకిస్తోందా, స్వాగతిస్తుందా, ఒక్క ముక్కలో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో చాలామందికి మంత్రి పదవులు కేటాయించి చాలా నష్టపోయారని అన్నారు. ఇంకా తెలుసుకోకపోతే వైసీపీ కనుమరుగు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

మంత్రి నారా లోకేశ్ 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక అదే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీకి మరిన్ని కంపెనీలు రానున్నాయని, రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. భారతదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గతంలో బొబ్బట్లు, పచ్చళ్లు, అప్పడాలు పరిశ్రమలు తీసుకువచ్చిన వారికి ఐటీ కంపెనీల విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. జగన్ అసెంబ్లీకి రాని పరిస్థితి ఉంది కాబట్టి కనీసం మీడియా సమావేశం పెట్టి గూగుల్ రాకను స్వాగతించాలని సూచించారు.

# మాకు భారత్ సాయం కావాలి..

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం.

అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం.. నా ఫోన్ మీరే చెక్ చేసుకోండి:

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన్ రావుతో తనకు సంబంధాలున్నాయంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రంగా స్పందించారు. ఆ ఆరోపణలను నిరూపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆయన సవాల్ విసిరారు. నిందితుడితో తాను వాట్సాప్‌లో చాటింగ్ చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని తేల్చిచెప్పారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధన్ రావు విచారణలో భాగంగా, జోగి రమేశ్‌తో వాట్సాప్‌లో చాట్ చేసినట్లు చెప్పాడని వార్తలు రావడం రాజకీయంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో బుధవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన జోగి రమేశ్, ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తన ఫోన్‌ను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్‌లకే ఇస్తానని, వారే స్వయంగా తనిఖీ చేసుకోవచ్చని అన్నారు.అంతటితో ఆగకుండా, తాను లై డిటెక్టర్ పరీక్షలకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. తిరుమల వెంకన్న, బెజవాడ దుర్గమ్మపై ప్రమాణం చేసేందుకు కూడా వెనుకాడబోనని స్పష్టం చేశారు. చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తనతో పాటు ప్రమాణానికి వస్తారా? అని ఆయన నిలదీశారు. తనపై ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. "పైన దేవుడు ఉన్నాడు..

# డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ కు తెలుసా?

- మొదటి పేజి తరువాయి

(సిట్) విచారణపై తమకు నమ్మకం లేదని, వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్దన్ పోలీసు కస్టడీ తర్వాత మాట మార్చాడని భరత్ ఆరోపించారు. ఈ నెల 6వ తేదీన విడుదల చేసిన వీడియోలో ఎవరి పేరూ చెప్పని నిందితుడు, కస్టడీ అనంతరం జోగి రమేశ్ పేరు చెప్పడం వెనుక కుట్ర ఉందని అన్నారు. మూడు నెలలుగా ఈ దందా కొనసాగుతోందని ఐపీఎస్ అధికారులే చెబుతున్నారని, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, అనకాపల్లి ప్రాంతాల్లో నకిలీ మద్యం బయటపడిందని ఆయన గుర్తుచేశారు.

అదే సమయంలో, మంత్రి నారా లోకేశ్ తీరుపై కూడా భరత్ విమర్శలు గుప్పించారు. "డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్ కు తెలుసా?" అని ప్రశ్నించిన ఆయన, ఈ అంశంపై మాజీ ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో బహిరంగ చర్చకు లోకేశ్ సిద్ధమా అని సవాల్ విసిరారు. అప్పటి మంత్రి అమర్‌నాథ్‌ను ఉద్దేశించి లోకేశ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్‌ను తామే అభివృద్ధి చేశామని డబ్బా కొట్టుకుంటున్నారని, వాస్తవానికి అభివృద్ధి అంతా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే జరిగిందని భరత్ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జగన్ 9 హార్బర్లకు శ్రీకారం చుట్టారని, అభివృద్ధి వికేంద్రీకరణ, పోర్టుల అభివృద్ధి వంటివన్నీ ఆయన ఆలోచనలేనని స్పష్టం చేశారు. జిందాల్ లాంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమివేయడం వల్లే ఆ సంస్థ మహారాష్ట్రలో రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని, అయితే దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యామని, ఇది వాస్తవమని ఈ సందర్భంగా మార్గాని భరత్ అన్నారు.

# నకిలీ మద్యంపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం

- మొదటి పేజి తరువాయి

కాదో సులభంగా తెలుసుకునే వీలు కలుగుతుంది. ఇకపై రాష్ట్రంలో విక్రయించే ప్రతి మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ ముద్రించడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిబంధన విధించింది. మద్యం కొనుగోలు చేసినవారు తమ స్మార్ట్‌ఫోన్‌లోని 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది. స్కాన్ చేసిన వెంటనే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తాయి. దీని ద్వారా అది ప్రభుత్వ అనుమతి పొందిన అసలైన మద్యమా లేక నకిలీదా అనేది స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ టెక్నాలజీతో కల్తీ మద్యం దందాను సమూలంగా నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించనట్లు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక సూచీలు ఏర్పాటు చేయాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హెూలోగ్రామ్, ప్రామాణికతను తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో రోజువారీ మద్యం విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్‌ను నమోదు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలి. తనిఖీ వివరాలను అక్కడ ఉన్న రిజిస్టర్‌లో నమోదు చేయాలి.డిపో నుండి మద్యం అందిన తర్వాత కనీసం 5 శాతం సీసాలను స్కాన్ చేయాలి. నకిలీ మద్యాన్ని గుర్తిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం గుర్తిస్తే లైసెన్స్ రద్దు చేసి, తదుపరి విచారణ చర్యలు చేపట్టాలి. నకిలీ మద్యంపై ఫిర్యాదు చేసేందుకు పర్యవేక్షణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావాలి. ఫిర్యాదులను కూడా ఇరవై నాలుగు
గంటల్లోనే విచారించి నివేదించాలి.కాగా, 'ఎక్సైజ్ సురక్ష' యాప్ వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని బార్లు, వైన్ షాపుల వద్ద 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించే సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. ఈ చర్యల ద్వారా వినియోగదారుల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నకిలీ మద్యం మాఫియాకు చెక్ పెట్టాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది.ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణలో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

# పండగ ఆఫర్లతో సైబర్ వల..

పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే (%ూాఖ%) ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

### మోసగాళ్లు అనుసరిస్తున్న విధానం

సైబర్ నేరగాళ్లు పండగ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, బహుమతులపై నమ్మశక్యం కాని ఆఫర్లతో కూడిన లింకులను సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ లింక్‌లపై క్లిక్ చేయడం లేదా వారు పంపిన ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా బాధితుల ఫోన్లలోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దీని సాయంతో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. కొందరు "దీపావళి గిఫ్ట్" వచ్చిందని నమ్మించి, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో చిన్న మొత్తంలో డబ్బులు కట్టించుకుని, ఆ తర్వాత పెద్ద మొత్తంలో దోచేస్తున్నారు.

### నగరంలో వెలుగుచూసిన మోసాలు

కేస్ స్టడీ 1: సికింద్రాబాద్‌కు చెందిన 29 ఏళ్ల మహిళకు ఓ ప్రముఖ షాపింగ్ సైట్ ప్రతినిధులుగా నమ్మించి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ఆమె గతంలో చేసిన కొనుగోలు వివరాలు చెప్పి, ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్‌కు ఎంపికయ్యారని తెలిపారు. రూ.5,000 విలువైన వస్తువు కొనుగోలు చేసి, ఆ మొత్తాన్ని నేరుగా ఓ బ్యాంక్ ఖాతాకు పంపాలని సూచించారు. ఆ తర్వాత గిఫ్ట్‌గా రానున్న ఐఫోన్ 13 కోసం జీఎస్టీ కింద రూ.9,840 చెల్లించాలని కోరారు. వారి మాటలు నమ్మిన ఆమె, పలు దఫాలుగా మొత్తం రూ.1,40,000 బదిలీ చేసి మోసపోయారు.

కేస్ స్టడీ 2: అజంపురాకు చెందిన 69 ఏళ్ల వృద్ధుడు ఓ ఆన్‌లైన్ యాప్ కస్టమర్ కేర్ కోసం గూగుల్‌లో వెతకగా, నకిలీ నంబర్ లభించింది. దానికి కాల్ చేయగా, అవతలి వ్యక్తి వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపి ఇన్‌స్టాల్ చేసుకోమని చెప్పాడు. అలా చేసిన వెంటనే, మోసగాళ్లు అతని కుటుంబ సభ్యుల ఫోన్లపై రిమోట్ యాక్సెస్ సంపాదించి, వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ.1,02,194 విత్‌డ్రా చేశారు.

### ప్రజలకు పోలీసుల సూచనలు

గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దు, అనధికారిక ఏపీకే ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయవద్దు.కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన ఈ-కామర్స్ వెబ్‌సైట్ల నుంచే కొనుగోళ్లు చేయాలి.అపరిచిత లింకులు, పోర్టళ్లలో మీ బ్యాంకింగ్, కార్డు వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమోదు చేయవద్దు.బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రాల పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు.అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2FA) ఎనేబుల్ చేసుకోండి.

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేసి, నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.




# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు




## కోనసీమ తిరుమల వాడపల్లిలో

# సూర్య-చంద్రప్రభ వాహన సేవలు ఆధ్యాత్మిక వైభవంగా





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 15** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి గ్రామంలోని అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో జరుగుతున్న 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఆరవ రోజు సూర్యప్రభ మరియు చంద్రప్రభ వాహన సేవలతో భక్తి పరవశంగా కొనసాగాయి.ఉదయం 10:34 గంటలకు స్వామివారు శ్రీకృష్ణ అలంకరణలో సూర్యప్రభ వాహనంపై ఆలయ ప్రాంగణం నుండి వెలువడి, వాడపల్లి ప్రధాన వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. సూర్యుని కాంతులా వెలుగులు వెదజల్లుతూ స్వామివారు భక్తులను అనుగ్రహించగా, "గోవిందా గోవిందా" నినాదాలతో వాతావరణం మార్మోగిపోయింది. సూర్యప్రభ వాహన సేవలో స్వామివారు సూర్యదేవుని ప్రతిరూపంగా భక్తుల ఆరోగ్యాభివృద్ధికి సంకేతంగా దర్శనమిస్తారని పురాణాలు సూచిస్తాయి. సూర్యోదయ సమయంలో జరిగే ఈ సేవలో భక్తులు స్వామివారి కిరణాలను స్పృశించేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆలయ వేదపండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద చార్యుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అష్టోత్తర శతకళశాభిషేకం, ప్రధాన హెూమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ వంటి విభిన్న పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అంతర్గత ప్రాంతమంతా పూలతో, పతాకాలతో, దీపాలతో నందనవనాన్ని తలపించేలా అలంకరించబడింది.సాయంత్రం 7:10 గంటలకు స్వామివారు మోహినీ అలంకరణలో చంద్రప్రభ వాహన సేవలో విహరించారు. చంద్రుని చల్లని కాంతుల్లో స్వామివారి దివ్యరూపం భక్తుల మనసులను పరవశింపజేసింది. చంద్రప్రభ వాహన సేవ రాత్రిపూట జరగడం ప్రత్యేకత. ఇది భక్తుల మనోనిగ్రహం, శాంతి, చల్లదనానికి సంకేతంగా భావించబడుతుంది. మోహినీ అవతారంలో స్వామివారు దర్శనమిచ్చిన ఈ సందర్భంలో ఆలయ పరిసరాలు దివ్యజ్యోతులతో మెరుస్తూ భక్తులను ఆధ్యాత్మిక మయంగా మంత్ర ముగ్ధులను చేశాయి.ఈ దివ్య వాహన సేవల్లో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు, ఉప కమిషనర్ నల్ల సూర్యచంద్రరావు దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య హెూమజ్యోతులు వెలుగులు వెదజల్లగా, భక్తులు క్షేమసమృద్ధులై వుండాలని స్వామివారిని ప్రార్థించారు.భక్తుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు ఆలయ సూపరిండెంట్ పులపర్తి రాంబాబు, రాపాక శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ సేవకులు, స్వచ్ఛంద సేవకులు, భక్తమండలి సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేశారు.బ్రహ్మోత్సవాల ఈ దశలో సూర్యుడు, చంద్రుడు రూపాల్లో దర్శనమిచ్చిన వాడపల్లి వెంకన్న భక్తులకు అనిర్వచనీయమైన ఆనందం, శాంతి, ఆధ్యాత్మికోత్సాహాన్ని ప్రసాదించారు





# ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో అల్లూరి జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర...





**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 15:** అడ్డతీగల మండలం లో మారుమూల గ్రామమైన చాకిరేవుల గ్రామంలో మంగళవారం రాత్రి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పల్లెనిద్ర చూశారు. ముందుగా అడ్డతీగల గ్రామ శివారు ఏకలవ్య మోడల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడిన అనంతరం ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలు ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వీరవరం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు విద్యార్థులకు విద్యాబోధనపై పలు సూచనలు ఇచ్చారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందజేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. సుమారు రాత్రి 9 గంటల ప్రాంతంలో చాకిరేవుల గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు, గ్రామంలో మహిళలు గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు హారతులు ఇచ్చి పూలమాలతో సత్కరించారు. బిజెపి జిల్లా కార్యదర్శి ఈ. స్వప్న కుమారి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి స్వప్న కుమారి స్వాగతం పలికారు, అనంతరం గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులు వారి గ్రామానికి కావలసిన కనీస అవసరాలు గురించి కలెక్టర్ కు వివరించారు.త్రాగునీరు, వ్యవసాయానికి నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ,వైద్యం విషయంలో సంతృప్తిగా ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చాకిరేవుల గ్రామానికి దగ్గరలో ఉన్న నక్కల మెట్ట గ్రామానికి సరి అయిన రోడ్డు సదుపాయం, విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి కల్పించాలని అలాగే కొద్దిపాటి వర్షానికి కరెంటు లేక ఇబ్బంది పడుతున్నామని, గ్రామంలో ఉన్న స్కూల్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుందని వర్షం వస్తే స్కూల్ మొత్తం తడిసి ముద్దవుతుందని దీనివలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, చాకిరేవుల గ్రామాన్ని ఆనుకుని 25 గ్రామాలు ఉన్నాయని వీటి మధ్యలో ఒక వాగు ప్రవహిస్తుందని, ఆ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను గ్రామస్తులు వివరించారు. అనంతరం కలెక్టర్ ఆ సమస్యలకు సంబంధించిన అధికారులను పిలిచి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమం సుమారు రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. అనంతరం స్కూల్ బిల్డింగ్ లో జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ప్రాజెక్టు అధికారి బి. స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ అన్ని శాఖల అధికారులు, మరియు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు మరియు బలగాలను మోహరించి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ గా రాహుల్ మీనా బాధ్యతలు స్వీకరణ





**రాజమహేంద్రవరం, "పెన్ పవర్, అక్టోబర్,15:**రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసి) కమిషనర్ గా రాహుల్ మీనా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తున్న ఆయనను రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కు కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆర్ఎంసి కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ అభయ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో నగరపాలక సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నగర ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలుంటే తనను సంప్రదించాలని కోరారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సాంకేతికత సాయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కార్పొరేషన్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, ఈఈ మదర్షా అలీ, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మర్యాదపూ ర్వకంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలసిన కమిషనర్ రాజీవ్ మీనా

నగరపాలక సంస్థ నూతన కమిషనర్ రాహుల్ మీనా బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు.

నగరపాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, శానిటేషన్, మౌలిక సదుపాయాల కల్పన పై అంశాలపై ఇరువురు చర్చించారు.

# 43వ వార్డులో ఆయేషా మసీదు షెడ్డుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, అక్టోబర్,15:**గత ఎన్నికల్లో తమ ఘన విజయానికి కారకులైన ముస్లిం వర్గాల సంక్షేమానికి, వారి అభివృద్ధికి తాము సహాయ సహకారాలు అందిస్థామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో 43వ వార్డులోని ఆయేషా మసీదు లో షెడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సమయంలో తొలుత ఈ మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చి మిగతా వాటిని సందర్శించడం తమకు సెంటిమెంటు అని చెప్పారు. 2019 ఎన్నికల లో తన సతీమణి ఆదిరెడ్డి భవానీకి, 2024 ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఈ మసీదు పెద్దలు, నాయకులు ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 45 రోజుల్లో దీన్ని పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. రాజేంద్రనగర్ మసీదుకు పొజిషన సర్టిఫికెట్ గురించి కృషి చేశామని తమ భవాని చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.లక్ష ఇచ్చామని, తన మిత్రులు రూ.50 వేలు ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, వి శంకర్, ముస్లిం మైనారిటీ నాయకులు చాన్ బాషా, ఎస్ కె బషీర్, అస్లాం, ఎండీ బాబా ఖాన్ (ఖాన్ భాయ్), అఫ్సరీ, రఫీ, ఎండీ షాజన్,అహ్మద్ ఉనిషా, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కల్తీ మద్యం పాపం వైసీపీదే



**వై రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 15 :** కల్తీ మద్యం పాపం ఆనాడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దే నని వై రామవరం మండల టిడిపి అధ్యక్షుడు పొత్తూరు కాంతారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన వైరామవరం లో బుధవారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంతరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో ఏజెన్సీలో జే బ్రాండ్ మద్యం ఏరులై పారించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆన్లైన్ అమ్మకాలు చేస్తున్నామని అధిక ధరలకు అమ్మి ఆఫ్ లైన్ అమ్మకాలు సంగతి మర్చిపోయారా అన్నారు. దసలవారీగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి జే బ్రాండ్ మద్యం అమ్మకాలు సాగించిన సంగతి ప్రజలకు గుర్తే వుండే ఉందని అన్నారు. ప్రస్తుతం నకిలీ మద్యం తయారు చేస్తూ పట్టుబడిన మధుసూదన్ రావు వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ అనుచరుడని గుర్తు చేశారు. ఇటువంటి తప్పులు చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కే చిన్నాలు దొర, యూనిట్ ఇంచార్జ్ కుప్ప శ్రీను, ఇంచార్జ్ ఎం వెంకటేశ్వర్లు, కే లక్ష్మణరావు, కే సుబ్బన్న దొర,సిహెచ్ బుల్లి దొర, కే నాగేశ్వరరావు, పి గంగరాజు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి మహా అన్నదానం .

- అన్నదానం లో ఏడు వేలమంది స్త్రీలు .





**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 15 .** స్థానిక రౌతులపూడి గ్రామంలో వెలసిన కనకదుర్గ అమ్మవారి విజయదశమిని పురస్కరించుకుని దేవి నవరాత్రులు తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోనే అతి వైభవంగా రోజుకో సాంఘిక సంస్కృతిక పౌరాణిక నాటకాలతో అతి సుందరమైన విద్యుత్ కాంతులతోదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారి ప్రియ పాత్రులైన ఆలయ కమిటీ వారు అమ్మవారి ఆశీస్సులుతో బుధవారం ఉదయం 11 గంటల నుండి ఆలయం వద్ద అమృత మహా అన్నదాన కార్యక్రమాన్ని అతి భారీ ఎత్తున గ్రామ పెద్దల సహకారంతో ప్రారంభించారు. ఈ అన్నదానం లో
మండల చుట్టుప్రక్కల గ్రామాల నుండి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించడానికి సుమారు ఏడు వేలమంది స్త్రీలు పాల్గొనడం అమ్మవారి మహిమగా కనువిందుచేసింది. అన్నదాన ఏర్పాటులో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.
స్త్రీలకు, పురుషులకు వేరు వేరు
కౌంటర్లను ఏర్పాటు చేసి ,అమ్మవారి అన్నదానప్రసాదాన్ని భక్తజన సందోహానికి అందించారు. ప్రతి ఒక్కరు కనకదుర్గ అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఇంతటి భక్తిశ్రద్ధలతో ముందు ఉంటున్న ఆలయ కమిటీ వారికి స్థానిక గ్రామస్తులే గాక మండల స్థాయి భక్తులు కూడా శ్రీ కనకదుర్గ అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని అమ్మవారిని కోరారు.

# అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం..






**అడ్డతీగల ,పెన్ పవర్, అక్టోబర్15:** అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో బుధవారం సిపిఆర్ ఎలా చేయాలి అన్నదానిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఎవరైనా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి,నివారణ చర్యలు తీసుకోవాలి అనే అంశంపై అవగాహనకల్పించారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీహర్ష సి పి ఆర్ ఎలా చేయాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నేర్పించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ, సిపిఆర్ యొక్క అవస్యకతను వివరించారు.ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి, వాటిని ఎలా అధిగమించాలి అనే వాటి గురించి వివరించారు. అనంతరం అవగాహనా ర్యాలీ హాస్పిటల్ ఆవరణలో చేసారు. ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ స్టాఫ్, హెడ్ సిస్టర్, దేవుడు, ఊహ, సునీత, విజయ, శానిటేషన్ స్టాఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాల కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లింపు!

- రిలే నిరాహార దీక్షను విరమించుకోవాలన్నా ఎమ్మార్వో
- నష్టపరిహారం తగ్గింపుతో ఆందోళనలో రైతులు

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,అక్టోబర్ 15:** పెదవలస-రంపుల ప్రాంతాల్లో ఎన్ హెచ్ 516ఈ రహదారి నిర్మాణం కారణంగా తమ కాఫీ తోటలను కోల్పోతున్న కాఫీరైతులు గత కొద్ది రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు గూడెం కొత్త వీధి తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు వెళ్లి రైతులతో మాట్లాడారు.గత నెల 8వ తేదీన ఇచ్చిన హామీ మేరకు ఐటీడీఏ పీవో పాడేరు వారు రైతుల కాఫీ మొక్కలు,చెట్ల నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించి డిమాండ్ నోటీసులను రైజ్ చేసి, నేషనల్ హైవేస్ అధికారులకు పంపించారు. ఈ మేరకు త్వరలోనే రైతులకు పరిహారం చెల్లింపులు జరగనున్నాయని వెల్లడించాయి.ఈ పరిణామాల నేపథ్యంలో, సదరు విషయాన్ని రైతులకు తెలియజేసి, నిరాహార దీక్షను విరమించుకోవాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. రహదారి నిర్మాణం వలన భూములు, కాఫీ తోటలు కోల్పోయిన రైతుల సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయడం జరిగిందని తెలిపారు. అయితే కాఫీ తోటల రైతులకు నష్టపరిహారం గతంలో ప్రకటించిన మాదిరిగా కాకుండా నష్టపరిహారం తగ్గించటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య పంట అయిన కాఫీ మొక్కలకు తక్కువ పరిహారం అందించటం భావ్యం కాదని రైతులు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో కాఫీ తోటలను కోల్పోతున్న పెదవలస చాపరాతి పాలెం గ్రామస్తులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ అధికారుల కనుసన్నలలోనే మోసాలు





**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** మండలంలో హౌసింగ్ అధికారుల కనుసన్నలలోనే హౌసింగ్ మోసాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

మండలంలో హౌసింగ్ కాలనీల పర్యవేక్షణ వర్క్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలోనే జరుగుతుందని పలువురు అంటున్నారు. మెటీరియల్ వాడకంలో నాణ్యత ప్రమాణాలు పాటించిన దాఖలాలు లేవని అంటున్నారు. హౌసింగ్ కాలనీలకి స్ట్రక్చర్ ప్లాన్ లేదని అనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని పలువురు ఆరోపిస్తున్నారు. చాలా కాలనీలకు పునాది లేకపోవడం, ప్లైన్త్ భీమ్ నాసిరకం మెటీరియల్ తో నిర్మించడం, సీసీ బాండ్స్ నాసిరకంగా ఉండడం వంటి సంఘటన చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు లేవని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లు,అధికారులు కుమ్మక్కై గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొద్దిపాటి వర్షాలకే ప్లైన్త్ బీమ్ క్రింద గొయ్యిలు ఏర్పడ్డాయని, ఇటువంటి నాసి రకం నిర్మాణాలు చేస్తే పది కాలాలు ఉండవలసిన ఇల్లు ఏ విధంగా ఉంటుందో నని లబ్ధిదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఇబ్బందితో అధికారులు స్పందించి జన్ మన్ పథకంలో మంజూరైన హౌసింగ్ కాలనీలను నాణ్యత ప్రమాణాలతో నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఆదర్శ మూర్తి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా

- **ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఐడిఏ - ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం**




**కాకినాడ, అక్టోబర్ 15 పెన్ పవర్:**భారత మాజీ రాష్ట్రపతి, ప్రజల ప్రియతమ శాస్త్రవేత్త, భారత రత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకుని కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ,కాకినాడ ఐడిఏ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ కలిసి డాక్టర్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డాక్టర్ నాయుడు మాట్లాడుతూ .. “మహనీయుల జయంతి వేడుకలు మనకు స్ఫూర్తి ప్రదాతలు. కలాం గారు నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి భారత గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చారు. ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణ.”ముఖ్య అతిథి డాక్టర్ అడ్డాల సత్యనారా యణ మాట్లాడుతూ “కలాం విద్యార్థులనే దేశ భవిష్యత్తుగా చూశారు. ఆయన జీవితమంతా యువతలో స్ఫూర్తిని నింపడానికే అంకితం అయ్యింది. ఆయన చివరి శ్వాస కూడా విద్యార్థుల మధ్యనే గడిచింది. విద్య సమాన అవకాశాలను అందించగల శక్తిగా ఆయన ఎప్పుడూ నమ్మేవారు.”కార్యక్రమంలో “విద్యార్థులు మెచ్చిన విశ్వవిజేత డాక్టర్ అబ్దుల్ కలాం” అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్, ఐడిఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి. తేజేశ్వరరావు, వాలంటీర్లు రాహుల్, నాని తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ పనుల్లో కదలిక



**ఏలూరు అక్టోబర్ 15 పెన్ పవర్ :** ఎట్టకేలకు పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో జలజీవన్ పనులకు కదలిక వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం చొరవతో పనుల గడువు పెంచడంతో బుధవారం పనులు ప్రారంభించారు. జెసిబి తో కాలువ తీసి పైప్ లైన్ అమరుస్తున్నారు.

# దోసకాయల పల్లి అగ్ని ప్రమాద బాధితులకు అండగా కంబాల





- **లక్ష పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం..**
- **నెల రోజులు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత..**

**కోరుకొండ, పెన్ పవర్,అక్టోబర్ 15:** కోరుకొండ మండలం దోసకాయల పల్లి గ్రామంలోని పాసాలమ్మ చెరువు వద్ద ఇటీవలే జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు, 40 మేకలు కాలిపోయి, సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యి సర్వం కోల్పోయిన జుత్తుగా సుబ్రహ్మణ్యం, వీరలక్ష్మి, గరికపాటి సత్తిబాబు, వరలక్ష్మి కుటుంబాలను విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తమను ఆదుకోవాలని బాధితులు కంబాల శ్రీనివాసరావు వద్ద కన్నీరు మున్నీరయ్యారు. అధైర్య పడవద్దని తన వంతు సహాయ సహకార అందిస్తానని వారికి ధైర్యం చెప్పారు. తక్షణమే బాధితులైన జుత్తుగా సుబ్రహ్మణ్యం, వీరలక్ష్మి కుటుంబ సభ్యులకు 70,000 వేలు, రూపాయలు, గరికపాటి సత్తిబాబు, వరలక్ష్మి కుటుంబ సభ్యులు 40,000 వేలు రూపాయలు మొత్తం లక్ష పది వేలు రూపాయలు చెక్కును బాధితులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే ఇరు కుటుంబ సభ్యులకు చేరొక గ్యాస్ స్టవ్, నెలకు సరిపడే కిరాణా, కూరగాయలు, నిత్యవసర సరుకులు, చీరలు, బట్టలు అందజేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసేన సంస్థ ద్వారా కష్టాల్లో ఉన్న వారికి ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ రామకృష్ణ, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, బత్తుల నానాజీ, పెద్దడా వెంకన్న దొర, దేశాల నరేష్, పసల గణేష్, నాగ రమేష్, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దోసపాటి సుబ్బారావు, సురేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గా రావు, గని రాజు, నందూరి దుర్గారావు, అంబటి శ్రీను, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



**11 మంది అరెస్ట్-రూ 50,000 నగదు స్వాధీనం**

**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 15:**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీతానగరం మండలంలోని కాటవరం గ్రామ శివారులో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ పర్యవేక్షణలో ట్రైనింగ్ ఎస్సై బి. సురేష్ సిబ్బందితో దాడి చేసి 11 మంది వ్యక్తులను వారి వద్ద నుండి 50 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు. మండలంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో గాని ఎవరైనా గ్యాంబ్లింగ్ పేకాట నిర్వహించిన జూదం, అడినా అలాంటి వారి పై చట్ట పరంగా కఠిన చర్యలుతీసుకొనబడునని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే మా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఉచిత బస్సుల కోసం మహిళలు పడిగాపులు



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** ఉచిత బస్సు పథకానికి మహిళల నుండి విశేష ఆదరణ లభిస్తున్న తరుణంలో వారికి సరిపడా బస్సులు సీతానగరం మండలంలోని సీతానగరం బస్టాండ్ లో లేకపోవడంతో గంటలకొద్దీ మహిళా ప్రయాణికులు బస్సుల కోసం పడి కాపులు పడవలసి వస్తూ ఉన్నది. గోకవరం డిపో రాజమహేంద్రవరం డిపోలో నుండి పది బస్సులను మహిళల కోసం ఉచితంగా ఆర్టీసీ వారు నడుపుతున్నారు. అయితే పెరిగిన మహిళ ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులు డిపో యాజమాన్యం ఉచిత పథకం తరువాత సరిపడ బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో సీతానగరం -బొబ్బిలంక- రాజమహేంద్రవరం- తొర్రేడు-ముగ్గళ్ళ- తదితర ప్రాంతాలకు వెళ్లే మహిళా ప్రయాణికులు సీతానగరం డిపోలో బస్సుల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. డిపోలో మహిళా ప్రయాణికులతో కిటకిటలాడుతూ కనిపిస్తూ ఉన్నది. మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఉచిత బస్సులను మరిన్ని ఏర్పాటు చేసి ప్రయాణికుల గమ్యస్థానానికి వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. గోకవరం రాజమహేంద్రవరం డిపో నుండి ఆర్టీసీ ఉచిత సర్వీసులు మహిళల కోసం మరిన్ని ఏర్పాటు చేయాలని మహిళా ప్రయాణికులు ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరుతూ ఉన్నారు.

## కలలు కనండి, ఆ కలలు సాకారం చేసుకోండి



- **ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్**

**ఏలూరు అక్టోబర్ 15 పెన్ పవర్ :** కలలు కనండి, ఆ కలలు సాకారం అయ్యేవరకూ పట్టువదలకుండా ప్రయత్నించండి అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఉద్బోధించారు. ఏలూరు శనివారం పేటలో ని ఆయన క్యాంపు కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు. బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కలలు కనండి, ఆ కలలు సాకారం అయ్యేవరకూ పట్టువదలకుండా ప్రయత్నించండి అంటూ యువతలో స్ఫూర్తి నింపిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, తమిళనాడులోని రామేశ్వరం లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి కృషితో పట్టుదలతో అత్యున్నత శిఖరాలకు ఎదిగిన అబ్దుల్ కలాంని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా యువనేత నారా లోకేష్ నాయకత్వంలో సంస్కరణలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ, అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## డా.ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 15:**డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి పురస్కరించుకుని అన్నదేవరపేటలోని డా.ఏపీజే అబ్దుల్ కలామ్ స్కూల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని, పాఠశాలకి సమీపంలో ఉన్న గర్నమెంట్ హాస్పిటల్లోని రోగులకు, సిబ్బందికి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, చాక్లెట్లు అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో డా.బి.నవ్యశ్రీ, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగిన సందర్భంలో స్కూల్ కరెస్పాండెంట్ డి.ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త అని, భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారని పేర్కొన్నారు. ఆయనను “మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా” అని కూడా పిలుస్తారని, ఆయన క్షిపణి, అణు కార్యక్రమాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం ప్రపంచ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు విద్యార్థులకు డి.ఉదయ్ కిరణ్ తెలియజేశారు.

# ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి గా పాంగి మత్స్య కొండ బాబు

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 15 :**బుధవారం ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ హుకుంపేట మండల ఇంచార్జి గా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు నియమితులయ్యారు, మంగళవారం పాడేరు లో నిర్వహించిన జిల్లా కార్యసాల లో ఇంచార్జి బాధ్యతలు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, అరకు పార్లమెంట్ ఇంచార్జి పుట్ట గంగయ్య ప్రకటించారు,మత్స్య కొండ బాబు తో పాటు హుకుంపేట మండల సహకార బ్యాంకు డైరెక్టర్ వంతల గాసన్న, అరకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్ని చిన్న తల్లి నీ సభ్యులు గా నియమించారు, ఈ సందర్భంగా ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక సుస్థిరత, దేశ బలోపేతం, చేతి వృత్తిదారులకు కలిగే భరోసా గురించి మండలంలోని కళాశాల, పాఠశాలలు, పంచాయతీ గ్రామాలలో మండల అధ్యక్షులు, మండల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం అవగాహనా కల్పించడం జరుగుతుంధని పేర్కొన్నారు,గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సెప్టెంబర్ 25 పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్బంగా ప్రారంభం అయినా ఈ కార్యక్రమం లో ప్రతి ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ నినాదం తో డిసెంబర్ 25 దివంగత ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ గారి జయంతి వరకు కార్యక్రమం మండలం లో కొనసాగుతుందని అన్నారు,మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి కృషి చెయ్యాలని ఒక ప్రకటన లో కోరారు.



# డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ అక్టోబర్ 15 :**భారత దేశపు మాజీ రాష్ట్రపతి, లి"మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"లిగా ప్రసిద్ధి పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, పేరిచర్ల ఫౌండేషన్ సహకారంతో స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్ ఇంద్రవాణి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా లయన్ పేరిచర్ల మురళీ కృష్ణరాజు మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం భారత రక్షణ రంగంలో క్షిపణి సాంకేతికత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, అలాగే భారతదేశపు తొలి ఉపగ్రహ ప్రయోగ వాహన రూపకల్పనలో ముఖ్యమైన సేవలు అందించారని తెలిపారు. పృథ్వీ, అగ్ని వంటి బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని చెప్పారు. ఆయన జీవితం భావి తరాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, అందుకే ఆయనను లి"మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"లిగా కీర్తిస్తున్నామని అన్నారు.

లయన్ ఇంద్రవాణి మాట్లాడుతూ, డాక్టర్ కలాం గారు భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించారని, తన వినయం, అంకితభావం, దేశాభివృద్ధి పట్ల నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఆయన రచించిన "వింగ్స్ ఆఫ్ ఫైర్" వంటి పుస్తకాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.



అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించామని, అదేవిధంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా విద్యార్థులకు శుభ్రత ప్రాముఖ్యతను తెలియజేసి చేతులు శుభ్రం చేసే విధానం గురించి అవగాహన కల్పించామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్ మద్దూకూరి మెహర్ ప్రసాద్, తమ్మిబత్తుల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు వి. సుబ్బలక్ష్మి, కె. రామకృష్ణ, కె. రత్నకుమారి, శశికళ, కె. కృష్ణరాజు, కె. కారుణ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో రెండు లక్షల ఉద్యోగాలు

- రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికే చారిత్రక నిర్ణయం - టీడీపీ నేతలు



**కాకినాడ, అక్టోబర్ 15 ,పెన్ పవర్:**
విశాఖపట్నంలో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏర్పాటు చేయబో తున్న భారీ డేటా సెంటర్ రాష్ట్రానికి అపూర్వమైన ఉపాధి అవకాశాల ను తీసుకువస్తుందని తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా మరో 80 వేల మందికి ఉపాధి లభిస్తుందని వారు పేర్కొన్నారు.బుధవారం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "గూగుల్ సంస్థను విశాఖకు తీసుకురావడం కూటమి ప్రభుత్వానికి చారిత్రక విజయమే. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ 13 నెలలుగా నిరంతరం శ్రమించడంతో ఈ కల సాకారం అవుతోంది," అని తెలిపారు.వారు మరోసారి స్పష్టం చేశారు.రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పడ నున్న ఈ డేటా సెంటర్ ఆసియా ఖండంలోనే అతిపెద్దది. దీని ద్వారా రాష్ట్రానికి కొత్త ఆర్థిక దిశ దక్కుతుంది."నేతలు గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ "మునుపటి జగన్ పాలనలో కక్షపూరిత నిర్ణయాల వల్ల పరిశ్రమలు రాష్ట్రం దాటాయి, అప్పులు మాత్రం పెరిగాయి. కానీ సీఎం చంద్రబాబు తన దూరదృష్టి, అంతర్జాతీయ పరిచయాలతో పెట్టుబడులను తిరిగి రాష్ట్రంలోకి తెస్తున్నారు," అన్నారు.మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆమోదం పొందాయని, పరిశ్రమల విస్తరణతోపాటు ఉపాధి సృష్టి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేతలు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ "వారి ప్రయత్నాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ మ్యాప్‌లో కొత్త దశలోకి ప్రవేశించింది" అని అభిప్రాయపడ్డారు.సమావేశంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సుంకర పావని, ఎండి జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణమోహన్, కాకరాపల్లి చలపతి, మేకా లక్ష్మణమూర్తి, ఆళ్ల బాలకృష్ణ, దేవు వెంకన్న, తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అభివృద్ధి వికేంద్రీకరణ విధానాలను కాపీ కొడుతున్న చంద్రబాబు, లోకేష్ లు

- రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రైవేటు పరం చేయడం, అమ్మడం సంపద సృష్టా ?
- కల్తీ మద్యం దందా పై సిబిఐతో విచారణ జరిపించాలి
- మీడియా సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబరు15:** గతంలో రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా వైసిపి ప్రభుత్వం, జగన్ అనుసరించిన అభివృద్ధి వికేంద్రీకరణ విధానాలను(పాలసీ ) నేటి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ లు కాఫీ కొడుతున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఎద్దేవా చేసారు. జగన్ చేసిన పనులను, చర్యలను విమర్శించిన చంద్రబాబు, లోకేష్ లు వారు ప్రభుత్వంలో చేస్తున్నదేమిటని భరత్ రామ్ ప్రశ్నించారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్ లోని వైసిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో భరత్ మాట్లాడుతూ, హైదరాబాద్ అభివృద్ధి కేవలం తొమ్మిది సంవత్సరాల చంద్రబాబుపాలన వల్లనే కాలేదని, ఆయన ముందు, తర్వాత ముఖ్యమంత్రుల పాత్ర ఉందని గుర్తు చేశారు. 1991లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ వచ్చిందన్నారు. చంద్రబాబు హయాంలో హైటెక్ సిటీ బిల్డింగ్ కట్టి, ఆయన సామాజిక వర్గాలు, బినామీల అభివృద్ధికి దోహద పడ్డారని వ్యాఖ్యానించారు. నేడు రాష్ట్రంలో మాల్స్ పేరుతో విశాఖ, విజయవాడలో కోట్ల విలువైన భూములను, మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని భరత్ విమర్శించారు.

చంద్రబాబు పాలన లో విభజిత ఏపీలోను ఎటువంటి అభివృద్ధి లేదని, సీపోర్ట్ లు, 9 ఫిషింగ్ హార్బర్స్ కు శ్రీకారం చుట్టింది జగన్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ని ప్రచారం చేసుకోవడంలో వైఫల్యం చెందామని ఆయన అన్నారు.

గూగుల్ డేటా సెంటర్ ఏపీకి రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. పి పి పి విధానంలో పబ్లిక్ ప్రాపర్టీ ఉండదని భరత్ అన్నారు. సుమారు రూ .4 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం కాకుండా ఉంటాయని, నాబార్డ్ , ఇతర పథకాల ద్వారా నిధులు లభ్యతను జగన్ సిద్ధం చేసారన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఆధునిక వైద్యం అందించాలనే చిత్త శుద్ధి ఈ ప్రభుత్వానికి ఉన్నట్లయితే కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తే సరిపోతుందని ఆయన అన్నారు. వేల కోట్లు విలువైన ప్రభుత్వ భూములను, ఆస్తులను ప్రైవేటు పరానికి దారదత్తం చేస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు నిధులు లేవని తప్పించుకోవడం శోచనీయమన్నారు. వందల కోట్లు ప్రజా ధనం, పర్యావరణం నాశనమైందని రిషికొండ నిర్మాణాన్ని విమర్శించి, ఇప్పుడు అమ్మేయడానికి సిద్ధపడటం ప్రభుత్వ ద్వంద్వనీతికి అర్థం పడుతుందని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జయచంద్రారెడ్డి వైసీపీ కోవర్ట్ అంటున్నారని అయితే, ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇచ్చారో చంద్రబాబు సమాధానం చెప్పాలని భరత్ డిమాండ్ చేసారు. ములకల చెరువు, ఇబ్రహీంపట్నం లు మాత్రమే కాదని, 16 నెలలుగా కాలంగా రాష్ట్ర ప్రజలతో నకిలీ మద్యం తాగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఈ దందా పై సిబిఐ విచారణ చేయించాలని, అన్ని అంశాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. సిట్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, టిడిపి నేతలపై సిట్ కేసు నమోదు చేస్తుందా అని భరత్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మండల ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ కమిటీల నియామకం



ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీల పర్యవేక్షకులు గరభారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బయ్యావరపు రాజేశ్వరరావు మాదిగ,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కొడమంచిలి వెంకట్రావు మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం వినోద్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి ఎం ఈ ఎఫ్ నూతన కమిటీలను ప్రకటించారు.ఎం ఎస్పి మండల కమిటీ అధ్యక్షులుగా గరభారపు శ్రీనివాస్ మాదిగ ములపర్తి నాగేశ్వరరావు మాదిగ ,రామవరపు రాజేష్ మాదిగలు ఉపాధ్యక్షులుగాను, ప్రధానకార్యదర్శిగా ములపర్తి భూషణం మాదిగ, కార్యదర్శిగా పులిగుర్తి రాములు మాదిగ పైడిమల్ల అప్పారావు మాదిగ కోశాధికారిగా,చిడిపి ప్రసాద్ మాదిగ ,ఇండిగమెల్లి సురేష్ మాదిగలు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు.ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా చాపల సూరిబాబు మాదిగ, మద్దాల శ్రీను మాదిగ

జగ్గారపు చిరంజీవి మాదిగ ఉపాధ్యక్షులుగాను , ప్రధాన కార్యదర్శిగా కుందేటి గగాధర్,
కొల్లి ముసలయ్య మాదిగ కార్యదర్శిగా,లంక డానియల్ మాదిగ కోశాధికరిగా,ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు పైడిమల్ల లక్ష్మణరావు మాదిగలను ఎన్నిక చేయడం జరిగింది .ఈ కమిటీల నిర్మాణానికి అనపర్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దాసరి రవికుమార్ మాదిగ, సీతానగరం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ కొమ్ముకూరు వీరబాబు మాదిగ, కొవ్వూరు ఇంఛార్జి ముప్పిడి డానియల్ మాదిగ , నిడదవోలు ఇంఛార్జి గాలంకి రాము మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, స్థానిక సీనియర్ మాదిగ నాయకులు పెద్ద ఎత్తున మాదిగ మహిళలు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో డీలర్లు నిబంధనలు పాటించాలి

- జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్



**ఏలూరు అక్టోబర్ 15 పెన్ పవర్ :** రేషన్ పంపిణీలో నిబంధనలు పాటించి రేషన్ డీలర్లు కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ రేషన్ డీలర్లకు సూచించారు. బుధవారం సివిల్ సప్లయస్ జాయింట్ కలెక్టర్ ను ఏలూరు జిల్లా డీలర్స్ యూనియన్ తరుపున రాజులపాటి గంగాధర్ గౌడ్, అధ్యక్షతన కలిసిపూల బొకే తో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు
కృష్ణం రాజు, వెంకట్రావు నాగేశ్వరావు, వెంకటేశ్వరావు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహెూత్సవం.

- భారీ ఎత్తున అన్నసమారాధన ..
- మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు చిరు సత్కారం



**కోరుకొండ,పెన్ పవర్, అక్టోబర్ 15:** కోరుకొండ మండల%శీ% బూరుగుపూడి గ్రామంలో చెరువుగట్టు వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభం స్థాపన మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



బుధవారం ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో స్వామివారికి వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుల సారధ్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, యజ్ఞాలు, యాగాలు శాస్త్రోక్తంగా జరిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఆలయ కమిటీ సభ్యులు యాగశాలలో ప్రత్యేక పూజ కార్యక్రమం జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు రాజాకు చిరు సత్కారం చేశారు. ఉదయం నుండి కొనసాగిన హెూమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ శాఖ మాజీ డైరెక్టర్ కంటే వినయ్ తేజ దంపతులు చేతుల మీద వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. అలాగే హెూమాల్లో చింతల వెంకటేశ్వరరావు దంపతులు, మానేపల్లి సుబ్బారావు దంపతులు, అడపా కిట్టయ్య, నంది సూరిబాబు, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడి పరిసరాల నుంచి తరలి వచ్చిన భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడబిడ్డలు, మహిళలు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాకలెక్టర్,కు వివిధసమస్యలపై వినతిపత్రం అందజేత

- వై.యస్.ఆర్.సి.పి.మండలనాయకులు కార్యకర్తలు



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.15**
చింతూరులో బుధవారం జరిగినఐటీడీఏ,గ్రీవెన్స్,కు జిల్లాకలెక్టర్,రావడంతో వి.ఆర్.పురం వై.యస్.ఆర్.సి.పి. జిల్లాఅధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,ఆర్టిఐ విభాగం జిల్లాఅధ్యక్షులు బొడ్డుసత్యనారాయణ,రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి,జిల్లాకలెక్టర్,కలసిపోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితులసమస్యలను వినతిపత్రంద్వారా తెలియజేయడం జరిగింది.వినతిపత్రంలో తెలియజేయబడిన వివరాలు18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్.అండ్.ఆర్.ప్యాకేజీ ఇవ్వాలని, గృహాల స్ట్రక్చర్,విలువలు పెండింగ్,లోఉన్న సమస్యలు, గత ప్రభుత్వహయాంలో మంజూరైన రహదారులు మండ లంలోని అన్నవరం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని,బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు,వృద్ధులు,వికలాంగులు,ప్రభుత్వ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని,బాలింతలు,గర్భిణిస్త్రీలుకొరకు108,104అంబులెన్స్,లు రహదారిలేక వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా యని,అంబులెన్స్,లు రాకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ వైద్యశాలకు వెళ్లుతున్నారని, తెలిపారు.గతప్రభుత్వ హయాంలో మంజూరు అయిన వరదల రహదారులు వెంటనే నిర్మాణం చేపట్టాలని, వి.ఆర్.పురం నుండి బీసీ కాలనీ మీదుగా తహసీల్దార్, కార్యాలయవరకు,నిర్మాణం చేపట్టాలని,రేఖపల్లి అటవీ శాఖ కార్యాలయం నుండి సద్దుగూడెం మీదుగా మంజూరైన రహదారునుత్వరగా పూర్తి చేయాలని,రైతులకు యూరి యాకొరత లేకుండా చూడాలని,ఇటీవల గోదావరివరదలు ఐదుసార్లురావడంతో రైతులు పంటపొలాలో వేసుకున్న పంటలుపూర్తిగా మునిగిపోవడంతో రైతులు నష్టపోవడం జరిగిందని,రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, సమస్యలతో కూడినవినతిపత్రాన్ని జిల్లాకలెక్టర్,కు బుదవారం వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు,చిన్న మట్టపల్లి సర్పంచ్,పిట్టా రామారావు, మండలనాయకులు పొడియం గోపాలరావు,కోటం జయరాజు,బంధంరాజు,ఎస్సీ సెల్,నాయకులు చీమల కాంతారావు,మాచర్ల వెంగళరావు,ముత్యాలరాజు,వై.సి. పి.మండలనాయకులు అందజేశారు.

# భారత క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం జయంతి



**అంబాజీపేట, పెన్ పవర్,అక్టోబర్15:**ప్రతీ విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హెచ్ ఎం. కె. సాయిరామ్ అన్నారు.

అంబాజీపేట ఉన్నత పాఠశాల లో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారత క్షిపణి పితామహుడు, భారతరత్న , మాజీ రాష్ట్రపతి డా. ఏ. పి.జె.అబ్దుల్ కలాం చిత్రపటానికి పాఠశాల హెచ్ ఎం. పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు ఉంచి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్. మూర్తి, స్టాఫ్ సెక్రటరీ రామలింగేశ్వర రావు, సైన్స్ ఉపాధ్యాయులు రాంబాబు, సత్తిబాబు, అరుణ జ్యోతి, పూర్ణిమ, అంజిబాబు పిఈటి ఆదిలక్ష్మి, విద్యార్థిని విద్యార్థినులు పాల్గొన్నారు.

# మారుజాతి కలప పట్టివేత...







**అడ్డతీగల, పెన్ పవర్ ,అక్టోబర్ 15:** అడ్డతీగల మండలం డి.రామవరం జంక్షన్ లో మంగళవారం రాత్రి అడ్డతీగల రేంజ్ ఆఫీసర్ షహేన్నా కు బోలోరా వాహనంపై కలప రవాణా జరుగుతుందన్న,ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో డి.రామవరం జంక్షన్ లో కాపు కాయడం జరిగింది అని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. అయితే వచ్చిన సమాచారం మేరకు ఏపీ5 టి.సి 38 24 నంబర్ గల బొలెరో వాహనంలో బర్ణికల .రమణ బాబు అనే వ్యక్తి రాజవొమ్మంగి మండలం సంజీవనగరకు చెందిన వ్యక్తి 18 బిళ్ళ కర్ర దుక్కలను రవాణా చేస్తూ పట్టుబడ్డాడని, అడ్డతీగల రేంజ్ ఆఫీసర్ తెలిపారు .వీటి విలువ సుమారు 26,355 రూపాయల గా గుర్తించి కేసు నమోదు చేశామని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. అక్రమముగా ఎవరైనా కలప రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ఎవరైనా కలప అక్రమ రవాణా సాగిస్తే వారి సమాచారాన్ని తమకు తెలపాలని, తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు .

# కేరళ డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్‌కు స్వగ్రామంలో ఘన సన్మానం





**భీమవరం, పెన్ పవర్ అక్టోబర్ 15 :**పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం గ్రామ ముద్దుబిడ్డ, కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ కి స్వగ్రామంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవం వీరవాసరంలోని ఎం.ఆర్.కె. జెడ్పీహెచ్ స్కూల్ ప్రాంగణంలో బుధవారం జరిగింది.
కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి. ముఖ్య అతిథిగా హాజరై, డిజిపి ని సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ, " రావాడ ఆజాద్ చంద్రశేఖర్ తమ స్వగ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణం. కేంద్ర ప్రభుత్వంలోని ఇంటెలిజెన్స్ బ్యూరో లో స్పెషల్ డైరెక్టర్‌గా సేవలందించి, ఇప్పుడు కేరళ రాష్ట్ర పోలీస్ శాఖ అధిపతిగా బాధ్యతలు నిర్వర్తించడం గొప్ప గౌరవం," అని అన్నారు. ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, సమర్థత యువతకు, పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.
"ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి పనిచేస్తే ఎవరికైనా విజయాన్ని సాధించడం సాధ్యమే అని రావాడ ఆజాద్ చంద్రశేఖర్ గ మరోసారి నిరూపించారు" అని ఎస్పీ పేర్కొన్నారు.
కార్యక్రమంలో భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ శ్రీమతి సి. నాగరాణి., అదనపు ఎస్పీ వి. భీమారావు (అడ్మిన్), రాజకీయ నాయకులు, అధికారులు, వీరవాసరం గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా జరిగిన ఈ సన్మాన మహోత్సవం సందర్భంగా ప్రజలు తమ అభినందనలు తెలియజేశారు.

# గుర్తేడు మండలం గా జీవో 377 విడుదల

**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** గుర్తేడు మండల కేంద్రంగా జీవో ఎంఎస్ నెంబర్ 377 విడుదల చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి జయలక్ష్మి బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారని వై.రామవరం ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.
వై రామవరం మండలాన్ని పరిపాలన సౌలభ్యం కోసం రెండు భాగాలుగా విభజించడం జరిగిందని తెలిపారు. 59 గ్రామాలతో గుర్తేడు మండలం గాను, మండల కేంద్రం గుర్తేడు లో ఉండే విధంగానూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వై. రామవరం మండలంలో 78 గ్రామాలు ఉండగా, మండల కేంద్రంగా వైరామవరం ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వం ప్రధానోపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ఏ.పి.రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ అధ్యక్షులు చెవ్వూరి రవి**

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్15:**స్కూల్ అసిస్టెంట్లలను మండల విద్యాశాఖాధికారిగా నియమించి, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాలను
అవమాన పరుచుట సరికాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ
అధ్యక్షులు చెవ్వూరి రవి అన్నారు.
మండల విద్యా కేంద్రం లో ప్రధానోపాధ్యాయుల సంఘ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ
అధ్యక్షులు చెవ్వూరి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పాఠశాల విద్యాసమస్యలపై వారు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించారు. ప్రధానోపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో
సమావేశం జరిగింది.
సమస్యలపై ప్రభుత్వం స్పదించి సనుకూలంగా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో పలు డిమాండ్ లను తీర్మానం చేసారు. ప్రభుత్వ, జిల్లా ప్రజాపరిషత్ ఉపాద్యాయ లకు ఉమ్మడి సీనియారిటీ సమస్య సుమారు 30
సం?లుగా అపరిష్కృతంగా ఉండడంతో పదోన్నతులకు ప్రతిభంధకాంగా తయారైనదని, దీన్ని వెంటనే పరిష్కరించి ప్రధాన ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్
కాల్పించాలన్నారు. విద్యా బోధనలో అసలు అనుభవం లేని అసిస్టెంట్
డైరెక్టర్ల (ఎ.డి)లను విద్యాశాఖాధికారులుగా నియ
మించుట దారుణ మని వెంటనే ఈ నిర్ణయం ప్రభుత్వం ఉపసంహరించు
కోవాలని డిమాండ్ చేసారు. హైస్కూల్ ప్లస్ స్కూళ్ళలోని ప్రధానోపాధ్యాయులు మరియ మండల విద్యాశాఖాధికారులను ప్రిన్సిపాల్ గా కల్పించాలన్నారు. యితర కార్యక్రమాలను తగ్గించి ఉపాధ్యాయులకు తగినంత బోధన సమయం ఇవ్వాలన్నారు. ఆరవతరగతి నుండి పదోవతరగతి వరకు గల విద్యార్థులకు
ట్యాబ్స్ స్థానే ప్రతి పాఠశాలకు 20 కంప్యూటర్లు మరియు ఫ్యాకల్టీని నియమించాలని, తద్వారా విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందిచాలని అన్నారు. ఈ సమావేశంలో తీర్మానించిన పలు అంశాలను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేసారు. అనంతరం రవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మోకా ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్, సిహెచ్. గోపాలకృష్ణ, ఎ.ఎల్. వరప్రసాద్, ఎన్. దుర్గాప్రసాద్, ఎన్.ఎస్.ఆర్. మూర్తి, ఎ. సాయి లు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలి





- **లక్షల ఎకరాలకు సాగునీరు, తక్కువ ధరకు విద్యుత్తు లభ్యత**
- **ప్రభుత్వం మరింతగా వేగంగా పనిచేయాలి**
- **మాజీ ముఖ్యమంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 15**
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం
అయిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో నిర్మాణ దశకు చేరుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం వల్ల రాష్ట్రంలో 7.20 లక్షల చాలా ఎకరాలకు సాగునీరు అందుతుందని,
2 .20 లక్షల ఎకరాలు
స్థిరీకరణ జరుగుతుందని, 960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం అందుబాటులోకి వస్తుందని, 20 పైసలకే విద్యుత్తు లభిస్తుందని అన్నారు. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి 1976 నుండి వరసగా వచ్చిన బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ సూచించిన కేటాయింపులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించుకోవాలన్నారు. అంతరాష్ట్ర సమస్యలు ఎదురైనప్పటికీ కోర్టుల ద్వారా సాధించుకోవాలన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నీటి వాడక కేటాయింపులపై స్టే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో ఉన్న నీటి ప్రాజెక్టుల సమస్యలను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలన్నారు. ఈ ప్రాజెక్టు నిరాశ్రయులకు పునరావాస ప్రయోజనాలను అమలు చేయాలన్నారు.
కేంద్రంలో మోడీ ప్రభుత్వం సహకారం తీసుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని రాజధాని నిర్మాణం తో సహా ఇతర భారీ ప్రాజెక్టులను పూర్తి చేయడంలోను, అభివృద్ధిని పరిగెత్తించడంలోనూ మరింత వేగంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమాన అభివృద్ధి సాధించాలని, ఇందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో జమిలి ఎన్నికలు విలువైన సమయం, వేల కోట్ల రూపాయలు మిగులుతాయిన్నారు. దేశంలో రెండవ దశ జీఎస్టీ సంస్కరణలు అమలు జరుగుతున్నాయని వీటి వల్ల సామాన్య ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. మద్యం కేసులో నిందితుడు రాజంపేట ఎంపీ మిధునరెడ్డిని కేంద్రం ఐక్యరాజ్యసమితికి పంపించడం పై మాట్లాడుతూ పార్లమెంటరీ పని విధానం స్వతంత్రత కలిగి ఉందన్నారు. సోము వీర్రాజు జన్మదిన సందర్భంగా ఆయనకు కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఇతర నాయకులు బొమ్మల దత్తు, రేలంగి శ్రీదేవి, ఎనమల రంగబాబు, గోపి ఆకుల శ్రీధర్, అడబాల రామకృష్ణ కొల్లివేరసి హారిక పాల్గొన్నారు అనంతరం పార్టీ కేడరు సోము వీర్రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# బోదిరెడ్డి వెంకటేశ్వర్లను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి.



**మా నాన్న మర్డర్లో కుట్ర కోణం దాగివుంది: కుటుంబ సభ్యుల ఆరోపణ.**

**నా భర్త బలవంతుడు, హత్యలో ఒక్కరు కాదు మరి కొంతమంది ఉండొచ్చు: భార్య సత్యవతి.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** స్థానిక నర్సీపట్నం రోడ్డు 17వ వార్డులో నివాసముంటున్న బోదిరెడ్డి వెంకటేశ్వర్లును హత్య చేసినట్లు రాజా రమేష్ పోలీసుల సమక్షంలో అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు వల్లూరి రాజా రమేష్ పై కేసు పెట్టి మంగళవారం రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే మృతుడు బోదిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తమ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు మరణం పట్ల కుటుంబ సభ్యులు రోధిస్తూ పలు సందేహాలు వ్యక్తం చేశారు.వెంకటేశ్వర్లను చంపిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించి, న్యాయం చేయాలని ఆవేదన చెందారు. మృతున భార్య బోదిరెడ్డి సత్యవతి మాట్లాడుతూ నా భర్త వృద్ధుడైనప్పటికీ బలవంతుడని, రాజా రమేష్ ఒక్కడే చంపి ఉండడని, అతనితో కలిసి మరి కొంతమంది చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తన భర్త సౌమ్యుడని, ఎప్పుడు ఎవరితోనూ గొడవ పెట్టుకోలేదని కన్నీటిపర్యంతం అయ్యారు. నా భర్త పై ఆధారపడి బ్రతుకుతున్నాం, పెద్ద దిక్కును కోల్పోయామన్నారు.
మృతుడు వెంకటేశ్వర్లు కుమారుడు బోదిరెడ్డి ఆంజనేయులు, కుమార్తె కరణం వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ మా కుటుంబాలను నాన్నే చూసేవారిని, తాతయ్య లేక మనవళ్లు బెంగ పెట్టుకున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రైతులకు సేద్యానికి ముందుగా పెట్టుబడి పెట్టి, వారికి పంటలు చేతికి అందిన తర్వాత రైతుల తిరిగి చెల్లించేవారన్నారు. అపరాల వ్యాపారంతో పాటు గిరిజన ప్రాంతాల్లో రేకుల ఇల్లు నిర్మించే పని చేసేవారు అన్నారు. ఈ వ్యవహారంలోనే వల్లూరి రాజా రమేష్, వెంకటేశ్వర్లు మధ్య స్నేహం పెరిగిందని గత రెండు మూడు సంవత్సరాలుగా దుశ్చర్తి, కొత్తూరు, వీరంపాలెం తదితర ప్రాంతాల్లో రేకుల ఇల్లు నిర్మించారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మా నాన్న వెంకటేశ్వర్లు ను రాజా రమేష్ హత్య చేయాల్సిన అగత్యం ఏమిటని ప్రశ్నించారు? అక్టోబర్ రెండో తేదీన రాజా రమేష్ ఫోన్ చేసి మా నాన్నను కారులో తీసుకువెళ్లాడన్నారు. ఆ సమయంలో తన దగ్గర కొంత సొమ్ము ఉన్నప్పటికీ, రైతులకు ఇవ్వాలని ఇంట్లో నుండి 50 వేల రూపాయల సొమ్ము పట్టుకెళ్లారన్నారు. ఆ సమయంలో వెంకటేశ్వర్లు ఒంటిపై ఆరు కాసుల బంగారు ఆభరణాలు ధరించి ఉన్నారన్నారు. వాటి కోసమే రాజా రమేష్ ఒక్కడే మా నాన్నను చంపాడు అనడం అనుమానాలకు తావిస్తుందన్నారు. వెంకటేశ్వర్లు హత్యలో ఏదో కుట్ర కోణం దాగి ఉంటుందని, పోలీసులు ఈ విషయమై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి హత్యా కుట్ర దారులను పట్టుకోవాలని, చట్టరీత్యా కఠినంగా శిక్షించి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మీడియా ముఖంగా అన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్,15:** నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా బుధవారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) డి. నరసింహ కిశోర్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన జిల్లా కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్పీ శు భాకాంక్షలు తెలియజేశారు



# రోబోటిక్ సర్జరీలపై వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు




- అధునాతన శస్త్రచికిత్సలలో అవగాహన పెంచాలి
- డాక్టర్ నితిన్ రిమ్మలపూడి

**కాకినాడ/అనపర్తి/ అక్టోబర్ 15 ,పెన్ పవర్:**గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక చికిత్సలు అందించే వైద్యులు (పీఎంపీలు) ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కలిగి ఉండాలని రాజమండ్రి డెల్టా హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ నితిన్ రిమ్మలపూడి సూచించారు. అనపర్తి, రాయవరం, బిక్కవోలు మండలాల ది పీఎంపీ కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నితిన్ మాట్లాడుతూ "రోబోటిక్ సర్జరీ పద్ధతులు నేటి ఆధునిక వైద్య రంగంలో విప్లవా త్మక మార్పులు తెచ్చాయి. హెర్నియా, గర్భాశయ, బేరియా ట్రిక్, గాల్ బ్లాడర్ వంటి వ్యాధులకు తక్కువ నొప్పి, తక్కువ వ్యయం, తక్కువ శస్త్రచికిత్స సమయంతో మేలైన చికిత్స అందించవచ్చు," అని వివరించారు. క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ సుమంత్ మండవ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ పై అవగాహన అవసరం. గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీఎంపీ అసోసియేషన్ ప్రశంసనీయం," అన్నారు. పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటి రాజు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పీఎంపీ వైద్యులు ఈ నెల 18న జరగనున్న రాష్ట్ర మహాసభకు తప్పనిసరిగా హాజరుకావాలి. ఈ సభ ద్వారా గ్రామీణ వైద్య సేవలకు బలమైన వేదిక ఏర్పడుతుంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ద్వారంపూడి సాయిరాం రెడ్డి, మండల కోశాధికారి నెలంశెట్టి శ్రీనివాస్, డెల్టా హాస్పిటల్ జీఎం (మార్కెటింగ్ %ం% ఆపరేషన్స్) క్రాంతికుమార్, హాస్పిటల్ సిబ్బంది మరియు పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నితిన్ రిమ్మలపూడి, డాక్టర్ సుమంత్ మండవలను సభ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి





కలెక్టర్ కీర్తి చేకూరి

**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 15:**జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతు నీరుకొండ సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో 12 ఎకరాల్లో చెరకు, బొప్పాయి, అరటి, పసుపు, కంద, డ్రాగన్ ఫ్రూట్, జామ మొక్కలను సాగు చేయడం అభినందనీయమని, పలువురికి ఆదర్శం అని తెలిపారు. జిల్లాలో మొత్తం 43 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, అందులో 2300 మంది రైతులు పూర్తిస్థాయిలో ప్రకృతి పద్ధతులను అనుసరిస్తున్నారని చెప్పారు. అలాగే 18 డ్రోన్ల టెక్నాలజీ ద్వారా 7800 మంది రైతులు 10600 ఎకరాల్లో కషాయాలు వాడుతూ పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆవుపేడ, మూత్రం ద్వారా జీవామృతం తయారీ, ముల్చింగ్, లింగాకర్షణ బుట్టల వాడకం వంటి ప్రకృతి పద్ధతులపై కలెక్టర్ రైతులతో చర్చించారు. ఈ సందర్భనం చాలా సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఎక్కడైనా సంస్కరణలు తొలి అడుగుతో సాధ్యం అవుతుందని, ఆ దిశలో కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎస్.మల్లికార్జునరావు, కొవ్వూరు హెచ్.ఓ.డి సుధీర్ కుమార్, ఏపిసిఎన్ఎఫ్ డీపీఎం బి.తాతారావు, అదనపు డీపీఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడి చింతల శ్రీనివాస్, ఏఓ ఎ.గంగాధర్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు మర్చిపోయారు...

- తక్షణమే ప్రత్యేక హెూదా ఇవ్వాలి...
- పీఎం మోదీ కి లేఖ
- కామన ప్రభాకరరావు...

**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 15:**కేంద్ర ప్రభుత్వం విభజ,న హామీలను మర్చిపోయిందని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కిందట రాష్ట్రం విడిపోయినప్పుడు విభజన హామీ చట్టాల్లో పెట్టిన హామీలలో ప్రధానమైనది స్పెషల్ స్టేటస్ అన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వలేదన్నారు. దానితోపాటు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చట్టంలో పెట్టినప్పటికీ నేటి కూడా మోడీ ప్రభుత్వం రాయలసీమ ఉత్తరాంధ్రప్రదేశ్ కు ఇవ్వలేదనీ విమర్శించారు. ఈ నెల 16 న భారత ప్రధాని మోడీ కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా రాయలసీమ ప్యాకేజీని తక్షణం అమలు చేయమని కాంగ్రెస్ పార్టీ పరంగా డిమాండ్ చేశారు. మోడీ ఇప్పటివరకు ఎన్ని అబద్ధాలు ఆడినా ఆంధ్ర ప్రజలు కాబట్టి మోసం చేసిన పట్టించుకోలేదన్నారు. నేడు మోడీ కర్నూలు వెళుతున్న సందర్భంగా తక్షణం రాయలసీమ ప్యాకేజీని అమలు చేయాలన్నారు. రాయలసీమ ప్రజలు దీనిపై స్పందించి ప్రధానమంత్రిని డిమాండ్ చేయలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్ పార్టీ మోడీకి పూర్తి మద్దతు గా ఉన్నప్పటికీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్రానికి రాయలసీమ ప్యాకేజీని తక్షణ అమలు చేసే విధంగా మోడీ పై ఒత్తిడి తీసుకురావాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని భాగస్వామి పార్టీల్ని డిమాండ్ చేశారు. తక్షణం రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను అమలు చేయాలని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.



# వేటమామిడి హెూసన్న హై స్కూల్ పేరు మార్పు బేస్ స్కూల్ గా అవతరణ..



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 15:** అడ్డతీగలమండలంవేటమామిడి గ్రామంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యనందిస్తున్న, హెూసన్నా స్కూల్ పేరు బేస్ స్కూల్ గా మార్పు చెందుతుందని యాజమాన్యం తెలిపింది. బేతని అసోసియేషన్ ఫర్ సోషియల్ ఎంపవర్మెంట్ బేస్ ఆధ్వర్యంలో నడుస్తున్న హెూసన్న స్కూల్ పేరు మార్చి, బేస్ స్కూల్ గా మార్పు చేయాలని బేస్ బోర్డు సభ్యులు మరియు పేరెంట్, టీచర్ అసోసియేషన్ పి.టి.ఏ సలహా మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. పేరు మార్పు విషయంలో ప్రజలనుంచి సూచనలు, సలహాలు లేదా అభ్యంతరాలు కోరుతూ, పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. సంబంధిత వ్యక్తులు 2025 అక్టోబర్ 20లోగా వేటమామిడి బేస్ క్యాంపస్‌లో ఉన్న స్కూల్ మేనేజ్మెంట్‌ను సంప్రదించి తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చని యాజమాన్యం తెలిపింది.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్ -నారా లోకేష్ కృషి అభినందనీయం - గుబ్బల మూర్తి



**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు15:**విశాఖపట్నంలో అంతర్జాతీయ గూగుల్ సంస్థ ఏర్పాటు అయ్యేలా మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అభినందనీయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుబ్బల మూర్తి అన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఇది చారిత్రాత్మక ముందడుగుగా నిలుస్తుందన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవటం అభివృద్ధి దిశగా శుభ పరిణామమని పేర్కొన్నారు.
దేశంలోనే అమెరికా తర్వాత మొదటి ఏఐ హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై నిలబెడుతుందని తెలిపారు. ఈ హబ్ ద్వారా గూగుల్ సెర్చ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడతాయని వివరించారు. సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్ ద్వారా అంతర్జాతీయ కనెక్టివిటీ పెరుగుతుందని, దీని వల్ల విశాఖపట్నం డిజిటల్ హబ్‌గా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు.
గతంలో మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసిన నారా చంద్రబాబు నాయుడు మాదిరిగా, ఆయన వారసుడు నారా లోకేష్ భవిష్యత్ తరాల అభివృద్ధికి పునాది వేస్తున్నారని గుబ్బల మూర్తి అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలన్నా, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నా లోకేష్ ఆలోచన సమర్థనీయం అని ఆయన పేర్కొన్నారు. సుమారు లక్ష మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయన్న గుబ్బల మూర్తి, "యువతకు ఉపాధి %-% రాష్ట్రానికి అభివృద్ధి" అనే ధ్యేయంతో చంద్రబాబు ,లోకేష్ జంట నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.

## అర్హత ఉన్నవారు ఓటరుగా నమోదు కావాలి-సాయి ప్రసాద్

**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 15 :**అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేయించుకోవాలని గోపాలపురం తహసిల్దార్,ఎన్నికల నమోదు అధికారి సాయి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులు ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వచ్చి కుటుంబాల యొక్క కొత్త ఓట్లను నమోదు చేసుకోవడం మృతి చెందిన వారి ఓట్ల తొలగించడం నూతన ఓటర్ల మార్పులు చేర్పులు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాజకీయ ప్రతినిధులు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల ఆయా కార్యాలయాల్లో వివరాలు అందించి సహకరించాలని కోరారు. వచ్చే ఏడాది జనవరిలో స్పెషల్ ఇంటెన్సివ్ డివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు నమోదు కావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,జాతీయ కాంగ్రెస్ పార్టీ లకు చెందిన నాయకులు కొర్లపాటి రాము,పిల్లి వెంకటేశ్వరరావు,ముల్లంగి శ్రీనివాసరెడ్డి,వేముల నాగరాజు లతోపాటు ఎన్నికల ఉపతహసిల్దార్ సాంబశివరావు సీనియర్ సహాయకులు నల్లరాజు,ఏఎస్ఓ జొదాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్డతీగల జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి..



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 15:** అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. ఆర్. స్వామీ ఆధ్వర్యంలో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ బృందం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం యొక్క జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని మంచి స్థాయికి ఎదగాలని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఐ హెచ్ ఆర్ పి సి ప్రెసిడెంట్ బాదా మోహన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిస్వార్థ రాజకీయవేత్త అని, మృదు స్వభావి అని ఆయన్ని ఆదర్శంగా తీసుకుని కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఐ హెచ్ ఆర్ పి సి రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ కోదండ వాసవి మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలువబడే అబ్దుల్ కలాం తన జీవితం పేపర్ బోయ్ గా ప్రారంభించి భారత రాష్ట్రపతి స్థాయికి చేరుకుని ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని, సాంకేతిక శాస్త్రంలో ఆయన చేసిన ఎనలేని కృషి అందించిన సేవలు అనిర్వచనీయమని, ఇప్పటి నుండి ప్రతి విద్యార్థి దశ నుండే తమ లక్ష్యాన్ని ఏర్పరచుకుని అది సాధించే దిశగా ప్రతీ ఒక్కరు ఇష్టంగా కష్టపడితే ఎంతటి స్థాయికి అయినా చేరుకోవచ్చని సూచించారు. ఇందులో భాగంగా ఐ హెచ్ ఆర్ సి పి బృందం విద్యార్థులకు పెన్నులు,స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఐ హెచ్ ఆర్ సి పి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తమదాల. కృష్ణారెడ్డి, అడ్డతీగల మండల ప్రెసిడెంట్ అభినందన్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


## మండల ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ కమిటీల నియామకం



**గోకవరం, పెన్ పవర్, అక్టోబరు 15 :** ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఎంఆర్పీఎస్ గ్రామ కమిటీల పర్యవేక్షకులు గరభారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కొడమంచిలి వెంకట్రావు మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం వినోద్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి ఎం ఈ ఎఫ్ నూతన కమిటీలను ప్రకటించారు. ఎం ఎస్పి మండల కమిటీ అధ్యక్షులుగా గరభారపు శ్రీనివాస్ మాదిగ ములపర్తి నాగేశ్వరరావు మాదిగ ,రామవరపు రాజేష్ మాదిగలు ఉపాధ్యక్షులుగాను, ప్రధానకార్యదర్శిగా ములపర్తి భూషణం మాదిగ, కార్యదర్శిగా పులిగుర్తి రాములు మాదిగ పైడిమల్ల అప్పారావు మాదిగ కోశాధికారిగా,చిడిపి ప్రసాద్ మాదిగ ,ఇండిగమెల్లి సురేష్ మాదిగలు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా చాపల సూరిబాబు మాదిగ, మద్దాల శ్రీను మాదిగ జగ్గారపు చిరంజీవి మాదిగ ఉపాధ్యక్షులుగాను , ప్రధాన కార్యదర్శిగా కుందేటి గగాధర్, కొల్లి ముసలయ్య మాదిగ కార్యదర్శిగా,లంక డానియల్ మాదిగ కోశాధికారిగా,ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు పైడిమల్ల లక్ష్మణరావు మాదిగలను ఎన్నిక చేయడం జరిగింది .ఈ కమిటీల నిర్మాణానికి అనపర్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దాసరి రవికుమార్ మాదిగ, సీతానగరం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ కొమ్ముకూరు వీరబాబు మాదిగ, కొవ్వూరు ఇంచార్జి ముప్పిడి డానియల్ మాదిగ , నిడదవోలు ఇంచార్జి గాలంకి రాము మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, స్థానిక సీనియర్ మాదిగ నాయకులు పెద్ద ఎత్తున మాదిగ మహిళలు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం పై కడియం లో కోటి సంతకాల సేకరణ

మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 15**
రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలం కడియం గ్రామంలో మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాన్ని వైసీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి వివరించాలని పిలుపు ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ కల్తీ మద్యంపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ అధ్యక్షుతన జరిగింది. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తోందని చెల్లుబోయిన అన్నారు.
వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాలకుల , అక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్న ప్రభుత్వం"



- ఏపీఐఐసీ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్" ప్రారంభం
- పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి నెలరోజుల కార్యక్రమం

**కాకినాడ, అక్టోబర్ 15 ,పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సి ఐ ఐ) సహకారంతో "భాగస్వామ్య సమావేశం 2025" కార్యక్రమాన్ని నవంబర్ 14, 15 తేదీలలో నిర్వహించనుంది.ఈ నేపథ్యంలో, రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఏపీఐఐసీ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్" అనే ప్రత్యేక కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ డ్రైవ్ అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక పార్కులను ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం, భద్రతా ప్రమాణాలను మెరుగు పరచడం, పరిశుభ్రత, పచ్చదనం, నీరు మరియు ఇంధన సామర్థ్యాన్ని పెంచడం, రోడ్లు, డ్రెయిన్లు మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది.జిల్లా స్థాయి ప్రారంభంకాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పోస్టర్ విడుదలలతో ప్రారంభించారు.కాకినాడ జోన్‌లో కార్యక్రమ వివరాలు

కాకినాడ జోన్ పరిధిలోని పారిశ్రామిక వాడలలో ప్రస్తుతం జరుగుతున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణాల ప్రగతిని సమీక్షించడంతో పాటు, పారిశ్రామిక పార్కుల మౌలిక సదుపాయాల బలోపేతం, పెట్టుబడుల ఆకర్షణ, యువ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సెమినార్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.అదేవిధంగా, ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ (4.0) 2024%-%29 మరియు ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ (4.0) 2024%-%29 మార్గదర్శకాలపై పెట్టుబడి దారులకు వివరణ ఇవ్వనున్నారు. పెట్టుబడులు %-% ఉపాధి ద్వంద లక్ష్యం.రాష్ట్ర ప్రభుత్వం 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామిక యూనిట్' నినాదంతో ముందుకు సాగుతోంది. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక పారిశ్రామిక పార్కు లేదా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పెట్టుబడుల సమీకరణ వేగవంతమవుతుందని ఏపీఐఐ సి కాకినాడ జోనల్ మేనేజర్ తెలిపారు.

## గోదావరి హారతి నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఆర్డీఓ రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 15:**కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో అక్టోబర్ 27న నిర్వహించ తలపెట్టిన గోదావరి హారతి కార్యక్రమం ఏర్పాట్లపై తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన పురప్రముఖులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ ఈసారి గోదావరి హారతి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలి అని అన్నారు. వీక్షకుల కోసం కూర్చునే సీటింగ్ ఏర్పాట్లు పెంచాలని, మూడు పందళ్లతో విశాలమైన వేదికను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమ ప్రచారం విస్తృతంగా జరగాలని, మంత్రులు, శాసనసభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఉన్నత అధికారులకి ఆహ్వాన పత్రికలు ముందుగానే పంపించాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఎదురైన చిన్నపాటి లోపాలను పరిగణనలోకి తీసుకుని ఈసారి కార్యక్రమం మరింత ప్రతిష్ఠాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి సంప్రదాయ పద్ధతిలో హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బర్ల శ్రీను మాట్లాడుతూ తిరుపతి పెద్దలు స్థానిక నాయకులతో సంప్రదింపులు జరపడం అవసరమని అభిప్రాయ పడ్డారు. దానికి స్పందించిన ఆర్డీవో రాణి సుస్మిత, ఇది లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న పవిత్ర కార్యక్రమం అని, మనమందరం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని అన్నారు.
సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపునేని చిన్ని, పిల్లలమర్రి మురళీకృష్ణ, పురపాలక సంఘ మేనేజర్ ఎం.భరత్, డిప్యూటీ డీఎంహెచ్వో, దేవాదాయ శాఖ అధికారులు, ఫైర్ ఆఫీసర్, దాస సాహిత్య ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎన్.వి.శివరామకృష్ణ, కలగర శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో బాలికల పట్ల వివక్షతను తొలగించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా . కె వెంకటేశ్వర రావు




**రాజమహేంద్రవరం , పెన్ పవర్, అక్టోబర్ 15**
అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా . కె వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో స్థానిక బొమ్మూరు ఈస్ట్ రిడ్జ్ స్కూల్, బొమ్మూరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బాలికల హక్కులు, భద్రత, ఆరోగ్యం సమాన అవకాశాల గురించి యువతలో అవగాహన పెంపొందించ దమన్నారు. సమాజంలో బాలిక పుట్టుకపై ఉన్న వివక్షను తొలగించి, ప్రతి ఆడపిల్లకు గౌరవం, భద్రత ప్రేమ లభించేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమేనన్నారు.
విద్యార్థులకు టీనేజ్ (ప్రెగ్నెన్సీ) వల్ల కలిగే శారీరక, మానసిక సామాజిక ప్రభావాల గురించి వివరంగా తెలియజేశారు. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల యువతి జీవితం ఎలా ప్రభావితం అవుతుందో, విద్య, ఆరోగ్యం భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావాలు పడతాయో వివరించారు. ఈ అంశంపై విద్యార్థులకు చట్టపరమైన సమాచారం తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టంగా వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు సమాజంలో లింగ అసమానతకు దారితీస్తాయని, ఆడపిల్లల పట్ల వివక్షను పెంచుతాయని తెలియజేసి, ఇటువంటి చర్యలను అరికట్టడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని పిలుపు నిచ్చారు. సమాజంలో బాలికల ప్రాధాన్యత గురించి ఒక ఆడపిల్ల కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఎంతటి విలువైన ఆస్తో, ఆమె విద్య, ఆరోగ్యం భద్రత సమాజ ప్రగతికి ఎంత అవసరమో వివరిస్తూ ప్రేరణాత్మక ప్రసంగాలు చేయబడ్డాయి. బాలికలు చదువుకొని ఎదిగితే సమాజం బలపడుతుందని, దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు చైతన్యం కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సత్య కుమార్ , శ్రీనివాస్ ప్రసాద్, జోషఫ్ హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# యువత అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలి-సాయి ప్రసాద్



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 15 :**మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ను యువత ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ సాయిప్రసాద్ అన్నారు.భారత దేశ 11వ రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సాయి ప్రసాద్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఎంతో పేదరికం నుండి ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తిగా ఉన్నతమైన స్థితికి చేరుకున్నారన్నారు.ఆయన ఎంత ఉన్నతమైన స్థితిలో ఉన్నప్పటికీ జీవితాంతం నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు.అటువంటి మహోన్నతమైన వ్యక్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఏఎస్ఓ వెంకట్ మాట్లాడుతూ కలాం తమిళనాడు రాష్ట్రంలోని ఒక మారుమూల గ్రామంలో జన్మించినప్పటికీ ఆయన దేశానికి ఎంతో సుపరిచితుడై ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అభినందించారు.దేశంలో అత్యంత ఉన్నతమైన భారతరత్న,పద్మభూషణ్ వంటి అత్యున్నతమైన పురస్కారాలను అందుకున్నారన్నారు.దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఎన్నో యూనివర్సిటీలు ప్రభుత్వ సంస్థలకు ఆయన పేరు పెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు.రక్షణ రంగంలో ఆయన చేపట్టిన చర్యలు తీసుకున్న నిర్ణయాలు దేశం యొక్క స్థితిగతులనే మార్చేసాయన్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సాంబశివరావు,సీనియర్ సహాయకులు హరీష్,మండల సర్వేయర్ తులసిమల్లి,ఎన్నికల సీనియర్ సహాయకులు నల్ల రాజు,గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో రెండు స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు రద్దు

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు - డా. జి. నరసింహా నాయక్**

**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 15:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలోని రెండు అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వాటి పీసీ %à పి ఎన్ డి టి చట్టం, 2000 ప్రకారం నమోదులను రద్దు చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. జి. నరసింహా నాయక్ తెలిపారు.రద్దు చేయబడిన స్కానింగ్ సెంటర్లు:1.డా. పి. నమ్రత, యూ.ఎస్, ఉమెన్ కేర్ సెక్యూరిటీ క్లినిక్ , డోర్ నెంబర్ 2-24-6/1, శ్రీనగర్, జన్మభూమి పార్క్ సమీపంలో, కాకినాడ %-% పిసి అండ్ పి ఎన్ డి టి రిజి. నెం: 541.2.డా. ఐ. వెంకట రత్నం, వెంకటేశ్వర స్కాన్ సెంటర్,6-1-11, నూకలమ్మ దేవాలయం సమీపం, జవహర్ స్ట్రీట్, కాకినాడ %-%పిసి%à పి ఎన్ డి టి రిజి. నెం: 5ఈ రెండు స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు అక్టోబర్ 14, 2025 నుండి రద్దు అమలులోకి వచ్చినట్లు తెలిపారు.డా. నరసింహా నాయక్ మాట్లాడుతూ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవ్యతిరేకమని హెచ్చరించారు. ఈ విధమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, నమోదు కాని డయాగ్నొస్టిక్ సెంటర్లు లేదా అర్హత లేని వైద్యుల గురించి సమాచారం లభించిన పక్షంలో, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పౌరులు ఈ వివరాలను టోల్ ఫ్రీ నంబర్: 1800-425-3355 లేదా వాట్సాప్ నంబర్: 9494113365 ద్వారా తెలియజేయవచ్చని ఆయన సూచించారు.జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ మరియు ఏఆర్టి సరోగసీ యాక్ట్ చట్టాలను కఠినంగా అమలు చేయడంలో ఆసుపత్రుల యజమానులు, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు ప్రభుత్వం సూచనలను పాటిస్తూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజ్ఞప్తి చేశారు.

# నవంబర్ 3 నుండి మున్సిపల్ కార్మికులు సమ్మె

**నూతన కమిషనర్ ను కలిసి సమ్మె నోటీసు అందజేసిన ఏఐటీయూసీ యూనియన్**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 15:**ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని నవంబర్ మూడో తేదీ నుండి సమ్మెకు వెళుతున్నామని యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు, రాజమండ్రి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, యూనియన్ నాయకులు డి దుర్గమ్మ, కాకి శారద, గిరి పోలమ్మ ఆధ్వర్యంలో
బుధవారం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తొలుత నూతనంగా విచ్చేసిన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు
ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరణించిన, రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతా నుండి యాక్సిస్ బ్యాంకు లోకి విరమించుకోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలన్నారు. 2023 నాటి ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది, స్కూల్ స్లీపర్స్ వారికి వేతనాలు పెంచి మంజూరు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున నవంబర్ 3 నుండి సమ్మె చేస్తున్నట్లు మధు ప్రకటించారు ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం మంజూరు చేయాలని, జీతాలు పెంచాలని, బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలన్నారు. పర్మినెంట్ కార్మికుల ఎస్.ఆర్ లను త్వరితగతన పూర్తి చేయాలని, కమిషనర్ కార్యాలయంలో ఆడిటర్ను నియమించాలని, ఎస్సార్లు పూర్తి చేయడంలో అలసత్వం విడనాడాలని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్స్, యూనిఫారం, ఎప్రాన్, గ్లౌజులు, పనిముట్లు కొరత తీర్చాలని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అక్టోబర్ 22న మున్సిపల్ కార్యాలయాలు ఎదుట ధర్నాలు నిర్వహించాలని, అక్టోబర్ 25వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభించాలని, అక్టోబర్ 27న ఆర్డీవో కార్యాలయం ముట్టడి , అక్టోబర్ 29,30 తేదీల్లో సిడిఎంఎ కార్యాలయం ఎదుట దీక్షలు, నవంబర్ 3 నుండి మున్సిపల్ సమ్మె ప్రారంభమవుతుందని ఆయన తెలియజేశారు.

# గాయపడిన లేగ దూడను కాపాడిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 15 :**దేవాలయాల పరిరక్షణ మాత్రమే కాదు మూగ జీవాల పట్ల మానవత్వం ప్రదర్శించిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి సభ్యుల సేవా గుణం మరోసారి నిరూపితమైంది. వివరాల్లోకి వెళితే స్థానిక క్వారీ రోడ్ నుండి లాలాచెర్వు వెళ్లే రోడ్ లో చిన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద ఒక లేగ దూడ గాయాలతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం సమితి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రవికుమార్ కు తెలిసింది. . గోవుల పరిరక్షణ కు ముందుండే సమితి సభ్యులు హుటాహుటిన అక్కడకు వెళ్ళి పరిస్థితిని చూసి విజయవాడ కు చెందిన పశు సంరక్షణ శాఖకు సమాచారం అందించడం తో సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి రాజమహేంద్రవరం శాఖకు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్సుతో సంఘటన స్థలానికి చేరుకొని లేగ దూడను పరీక్షించి తగిన చికిత్స చేయడం తో పాటు ఆసుపత్రి కి తరలించి సెలైన్ ఎక్కించి మరింత మెరుగైన చికిత్స అందించి గాయాలకు కట్లు కట్టి తిరిగి తల్లి ఆవు దగ్గర విడిచి పెట్టారు. ప్రస్తుతానికి దూడ పరిస్థితి మెరుగ్గా వుంది. దూడను ఆసుపత్రి కి తరలించే క్రమంలో అంబులెన్సు కు అడ్డుగా నిలబడి తల్లి ఆవు చేసిన హడావిడి తల్లి ప్రేమ ను చూసిన అక్కడి ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ విషయంలో ప్రధాన పాత్ర పోషించిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితికి చెందిన సాయికృష్ణ, మీనాక్షి రెడ్డి. ప్రతి సభ్యునికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియచేశారు.

# తామరాడ హైస్కూల్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి.



**కిర్లంపూడి, పెన్ పవర్,అక్టోబర్ 15:** కిర్లంపూడి మండలం తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ముఖ్యంగా ఉపాధ్యాయులకు అసెస్మెంట్ బుక్స్ వాల్యుయేషన్ చేయడంపై పలుసూచనలు చేశారు. చాలా నిశితంగా పరిశీలించిన తరువాత మాత్రమే వాల్యుయేషన్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. 6వ తరగతి నుండి 9 వ తరగతి వరకు తెలుగు,ఇంగ్లీష్ తోపాటు గణితం అసెస్మెంట్ బుక్స్ ను వెరిఫై చేసారు. అనంతరం స్టాఫ్ కు మీటింగ్ పెట్టి విద్యార్థులలో చదవడం,రాయడం ఎలా అభివృద్ధి పరచాలో సవివరంగా తెలియజేశారు. గణితంలో బేసిక్స్ పిల్లలకు నేర్పించడంలో 6వ తరగతి నుండే ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు, టి జోసెఫ్, మక్కా చిన్నారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా వసుధ ఫౌండేషన్



**పెనుమంట్ర,పెన్ పవర్, అక్టోబర్ 15:**సమాజంలో కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం మాత్రమే కాదు, ఆ దారిలో మార్గదర్శకత్వం చూపే వ్యక్తులు, సంస్థలు చాలా అరుదు. అలాంటి మానవతా సేవలో నిత్యం ముందంజలో ఉండే సంస్థగా వసుధ ఫౌండేషన్ మరొకసారి చాటుకుంది.బుధవారం పాలకొల్లులో ప్రముఖ హొమియోపతి వైద్యులు డాక్టర్ కోసూరు రామకృష్ణ ఆనందరాజు చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కాళ్ల మండలం కోపల్లె గ్రామానికి చెందిన పెనుమత్స పార్వతి (49), భీమవరం మండలం బలుసుమూడి గ్రామానికి చెందిన పంది ముత్యాలరావు (55), పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు కుక్కల రాంబాబు (50) ఈ ముగ్గురూ తీవ్ర అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. వీరి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, వారి సమస్యలను ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక సేవను తమ జీవిత ధ్యేయంగా చేసుకున్న వెంకట్రామరాజు, మానవతా హృదయంతో వెంటనే స్పందించి, ముగ్గురు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు మాట్లాడుతూ మంతెన వెంకట్రామరాజు పరిశ్రమల్లో ఎదిగి ఉన్నప్పటికీ, సమాజానికి తిరిగి ఇవ్వాలన్న తపనతో 'మానవసేవయే మాధవసేవ అని నమ్మి నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడం గొప్ప సేవని అన్నారు.

పాలకొల్లు, ఆచంట, భీమవరం పరిసర ప్రాంతాల్లో పేద రోగులకు సాయం అందించడంలో పెనుమత్స బుద్ధరాజు నిరంతరం శ్రమిస్తున్న తీరు ప్రశంసనీయమైంది," అని ఆయన అభినందించారు.ఆర్థికసాయం అందుకున్న కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్వతి కుమారుడు రామకృష్ణంరాజు, ముత్యాలరావు భార్య కనకదుర్గ, రాంబాబు భార్య వరలక్ష్మి,భగ్గేశ్వరం గ్రామ నాయకులు కుక్కల సత్యనారాయణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య..



**ఆలమూరు,పెన్ పవర్, అక్టోబర్ 15:**మండలంలోని మడికి గ్రామ శివారు(చిలకలపాడు) లో దారుణం జరిగింది. ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకపాడులో చోటుచేసుకుంది.వివారాల్లోకెళితే ... గత వైసిపి ప్రభుత్వంలో వాలంటీర్ గా చేసి, ప్రస్తుతం సెలూన్ షాప్ నిర్వహించే పావులూరి కామరాజు (చంటి) (36) నాగదేవి సుమారు అయిదేళ్లక్రితం ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు నుంచి కేసు కోర్టులో నడుస్తుంది. ఇటీవలనే కేసు విషయంలో లోక్ అదాలత్ లో రాజీ కూడా జరిగింది. ఈక్రమంలో ... మంగళవారం రాత్రి అయిదవ తరగతి చదువుతున్న అభిరామ్ (11) ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్ (8) లకు పురుగులమందు పట్టించి చంపి, అనంతరం ఫ్యాన్కు ఉరేసుకొని చంటి ఆత్మ చేసుకున్నాడు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు కూడా వీడియో చేసినట్లు తెలుస్తుంది. దీనిపై రావులపాలెం రూరల్ సి ఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి. నరేష్ లు విచారణ చేపట్టారు.

## కొత్తూరు సెంటర్లో పిచ్చి కుక్క స్వైర విహారం.

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 15:**కొత్తూరు సెంటర్లో బుధవారం సాయంత్రం పిచ్చికుక్క అలజడికి పలువురు భయభ్రాంతులకు గురయ్యారు. సుమారు ఆరుగురిని కరిచి ఆ పిచ్చి కుక్క చింతలూరు కాలనీ వైపు వెళ్లినట్లు స్థానికులు తెలియజేశారు. గాయపడిన ఆరుగురిలో ఇరువురికి తీవ్రంగా రక్తస్రావమైనట్లు స్థానికులు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆలమూరు,కొత్తూరు సెంటర్ చింతలూరుతో పాటు పలు గ్రామాల్లో శునకాల బెడద అధికంగా ఉంది. గతంలో పెదపల్ల లో ఇదేవిధంగా పిచ్చికుక్కలు పశువులపై దాడి చేసి వాటిని కరిచి గాయపరిచిన సందర్భంలో ఆ గ్రామ పంచాయితీ తీసుకున్న చర్యలే ఆలమూరు, చింతలూరు గ్రామ పంచాయతీల సైతం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దీపావళి సామానుల విక్రయదారులు తగు జాగ్రత్తలు పాటించాలి.





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 15:** దీపావళి సామానుల విక్రయదారులు పలు జాగ్రత్తలు పాటించాలని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై ఆర్ కె శ్రీనివాస్ తెలియజేశారు.బుధవారం కిర్లంపూడి మండలంలో దీపావళి రిటైల్ షాపులు పెట్టే స్థలాలను కిర్లంపూడి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తాహాసిల్దార్, జె.చిరంజీవి, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ, కిర్లంపూడి ఎస్సై జి సతీష్ , ట్రైనీ ఎసై ఎం రాజు, ప్రత్తిపాడు అగ్నిమాపక అధికారి శ్రీరాముడు లతో కలసి పరిశీలించారు

ఈ సందర్భంగా రిటైల్ టెంపరరీ లైసెన్స్ హొల్డర్స్ కు తగిన సూచనలు, సలహాలతోపాటు తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి వివరించారు.షాపుకు షాపుకు మూడు మీటర్ల దూరం ఉంచాలని, ఫైర్ నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్ డ్రమ్స్ , ఇసుక, పెట్టుకోవాలని, కొనుగోలు దారుల వాహనాలు పార్కింగ్ గురించి ఇతర ప్రమాద నివారణ జాగ్రత్తలు ,సూచనలు, సలహాలు ఇచ్చారు.

## రహదారిపై పోసిన మట్టి కుప్పలు.. చదును చేయడం మరిచిపోయిన అధికారులు..

**గుంతలు పడ్డ రోడ్డు ప్రయాణం సాగేదెలా. ప్రాణ భయంతో ప్రజలు**
**ఆర్ అండ్ బి అధికారుల పనితీరు శూన్యం**







**ఎటపాక, పెన్ పవర్, అక్టోబర్ 15:**అల్లూరు జిల్లా ఎటపాక మండల పరిధిలోని కన్నయ్య గూడెం నుంచి ఎటపాక గ్రామ శివారు వరకు గుంతలపడ్డ రోడ్లలో మట్టి కుప్పలను పోసి చదువు చేసే క్రమంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని ఎటపాక మండలం వైసీపీ నాయకుడు గొల్లపల్లి శివ బాబు అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వివరాల్లోకి వెళితే... తెలంగాణ రాష్ట్రానికి చెందిన చర్ల మండల పరిధిలోని ఇసుక రాంపుల నుంచి యదేచ్ఛగా అధిక బరువులతో ఇసుక లారీలు ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కన్నాయిగూడెం ఎటపాక మండలాల మీదుగా భద్రాచలం చేరుకునే క్రమంలో సుమారు ఆంధ్రాకు సంబంధించిన పది కిలోమీటర్ల రాష్ట్రీయ రహదారి పూర్తిగా పాడైపోయిందని, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహన రాకపోకలకు అంతరాయాలు ఏర్పడుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఎటువంటి ప్రయోజనం లేకపోయింది, నిత్యం వందలాది లారీలు అధిక బరువులతో ఈ మార్గం వైపు వెళ్తుంటే రోడ్డుపై వెళ్లే వాహనదారులు ప్రజలు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయభ్రాంతులతో గురవుతున్నారని అన్నారు, ఇసుక లారీలు ఎదురు బదులుగా వచ్చే క్రమంలో రోడ్డు పూర్తిగా కృంగిపోవడంతో అటుకు వెళ్లే ప్రజలు, వైద్య సేవలు నిమిత్తం వెళ్లవలసిన అంబులెన్స్ కూడా వెళ్లడానికి వీలు లేకుండా పూర్తిగా ఇసుక లారీలతోనే రోడ్డు మొత్తం నిండిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇకనైనా ప్రభుత్వ అధికారులు ఈ మార్గం ద్వారా వచ్చే ఇసుక లారీలను రహదారి మళ్లించి చర్ల నుంచి ఏటూరునాగారం వైపుగా మళ్లించే ప్రయత్నం చేస్తే ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు, ఇట్టి విషయంపై ఇటీవల కాలంలో చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లామని అయినా ఎటువంటి పరిష్కారం దొరకలేదని అన్నారు, అదేవిధంగా ఆంధ్ర ఆర్ అండ్ బి అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు, గోతులు పడ్డ రోడ్లను మరమ్మత్తులు చేయాలని సరిహద్దు గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించడంతో సంబంధిత అధికారులు గుంతలు పడ్డ రోడ్డుపై అడ్డంగా మట్టి కుప్పలు పోసి వాటిని చదును చేయడం మరిచిపోయారు, ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర వీడి దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లను మరమ్మత్తులు చేయించి వాహన రాకపోకలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు, స్థానిక గ్రామస్తులు ఓటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..



## కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 15 :** నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనాను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నగర పాలక సంస్థ ఆవరణలోని ఆయన ఛాంబర్‌లో పార్టీ నాయకులతో పాటు రాహుల్ మీనాను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రాజమహేంద్రవరం సిటీ నగరాభివృద్ధి, రానున్న పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై చర్చించారు. తెలుగు దేశం పార్టీ నగర కమిటీ సభ్యులు, నాయకులు, వివిధ ధార్మిక సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## చేతులు కడుక్కుందాం ఆరోగ్యంగా ఉందాం.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 15:**చేతులు కడుక్కుందాం ఆరోగ్యంగా ఉందామని ఏపిఎం సత్తిబాబు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన ఆలమూరు మహిళా సమాఖ్య కేంద్రంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే జరుపుకుంటామని,వ్యాధుల నివారణకు సబ్బుతో చేతులు కడుక్కోవడం ఎంత ముఖ్యమో మనకందరికీ తెలిసిందే అన్నారు. సబ్బుతో చేతులు కడుక్కోవడం ఒక సులభమైన,ప్రభావవంతమైన మార్గమని, సరైన చేతుల శుభ్రతతో, శ్వాసకోశ, ప్రేగు సంబంధిత వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయంత్రం బడితో అక్షర విజ్ఞానం.

- వాలంటరీ టీచర్స్ అవగాహన సదస్సు
- ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ భాస్కరరావు..



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 15:** సాయంత్రం బడితో మహిళలు అక్షర విజ్ఞానం పొందుతూ ఆర్థిక అభివృద్ధి చెందాలని ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ భాస్కరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆలమూరు మహిళ సమైక్య కార్యాలయంలో ఏపిఎం సత్తిబాబు ఆధ్వర్యంలో వయోజన విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించగా,వాలంటరీ టీచర్స్ అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ భాస్కరరావు, ఎంపీడీవో రాజు పాల్గొన్నారు. ముందుగా ఎంపిక చేసిన 160 మంది వాలంటరీ టీచర్లకు సాధన పత్రాలు,పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విద్యా అవగాహన లేని 30 మందిని ఎంపిక చేసి పదిమందికి ఒక టీచర్ ను నియమించామన్నారు. అలాగే టీచర్ గ్రూపుకు సంబంధించిన పదిమంది మహిళలకు చదువుతోపాటు,రోజువారి జీవన విధానంపై అవగాహన కల్పించాలని సూచించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎకౌంటెంట్ కుమార్,మహిళా సమాఖ్య సిబ్బంది,వాలంటీ టీచర్స్, మహిళలు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ ను సత్కరించిన బాబ్జి



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 15:**ఉమ్మడి తూ. గో. జిల్లాకు చెందిన డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు)ను మండలంలోని నర్సిపూడి సొసైటీ చైర్మన్ రాయుడు వెంకటస్వామి(బాబ్జి) రాజమహేంద్రవరం విచ్చేసిన ఆయన్ని స్థానిక జిల్లా కోపరేటివ్ బ్యాంకులో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి, అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా బాబ్జి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సిపూడి సొసైటీకి సంబంధించి ముఖ్యంగా రైతుల సౌకర్యార్థం అదనపు గోదాములు నిర్మించాలన్నారు. అలాగే స్థానికంగా నర్సిపూడిలో కళ్యాణ మండపం లేదని ఈ రెండింటి కోసం ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని బాబ్జి వివరించారు.

# పేపర్ మిల్లు వ్యవహారంలో సూటుకేసులు తీసుకున్నట్లు ఆధారాలు చూపించగలరా ?



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబరు15:** ఆధారాల్లేని ఆరోపణలతో బురదజల్లడం ఈవీఎం ఎమ్మెల్యేకి అలవాటేనని ఎన్నికల ముందు కూడా 25శాతం కమీషన్ తీసుకున్నట్లు కరపత్రాలు వేశారని
వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు.
అధికారంలోకి వచ్చాక ఎందుకు నిరూపించడం లేదని ఆయన ప్రశ్నించారు. బుధవారం భరత్ మీడియాతో మాట్లాడుతూ , పేపర్ మిల్లు వ్యవహారంలో కూడా తనకు సూటుకేసులు అందించారని ఆరోపించడం శోచనీయమన్నారు. ఐదేళ్ల క్రితం ఆయన రూ 9వేలు వేతనం పెంచి అగ్రిమెంట్ చేసారని, ఈవీఎం ఎమ్మెల్యే ఎన్నో ప్రగల్భాలు పలికి రూ 5,800 అగ్రిమెంట్ చేసారని భరత్ వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి అయినా ఎక్కువ అగ్రిమెంట్ చేయాలి కదా అని ఆయన నిలదీసారు. .

తమ హయాంలో మేనేజ్ మెంట్ ని ఒప్పించి రూ 6500చేస్తామంటే ఎందుకు అడ్డుకు న్నారని భరత్ అడిగారు. అంతకంటే తక్కువకు అగ్రిమెంట్ చేయడం మోసం కాదా అని భరత్ నిలదీసారు. తాను ఆస్తులు ఏమీ కొనలేదని, ఉన్నవి అమ్ముకున్నాని భరత్ అన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయడానికి తనకు, ప్రభుత్వానికి, రాజకీయాలకు సంబంధం ఏమిటని భరత్ ప్రశ్నించారు. మేనేజ్మెంట్ సూటుకేసులు తనకు ఇచ్చారన్నారు. పరంపర మిల్లు యాజమాన్యం చేస్తే నాకు సంబంధం ఏమిటన్నారు. పరంపర వన్, పరంపర 2, కోర్ , నాన్ కోరు, టెంపరరీ పోస్టుల పర్మినెంట్ వంటివన్నీ కల్పి 324 పోస్టులు 2014నుంచి 2024దాకా జరిగాయని, 2023 వరకు ప్రవీణ్ చౌదరి టీఎన్టీయూసీ లీడర్ గానే తెలుగుదేశంలో ఉన్నాడని అయన గుర్తుచేసారు. 2023వరకు 324పోస్టుల్లో 270పోస్టులు ప్రవీణ్ చౌదరి టీడీపీలో ఉండగానే జరిగాయి కదా, అప్పుడు ఎందుకు మాట్లాడలేదన్నారు. అప్పుడు వాషింగ్ మెషిన్ లో కడిగి ఉన్నాడా అన్నారు. ప్రవీణ్ చౌదరి కి కొమ్ముకాయాల్సిన అవసరం నాకులేదన్నారు. టీఎన్టీయూసీ నుంచి 300,400మంది కార్మికులు వచ్చి కలిస్తే , కార్మికుల బలం వైసిపికి చేరుతుందని పార్టీలోకి తీసుకున్నానని ఆయన స్పష్టంచేసారు. రాజమండ్రిలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు మితిమీరిపోతున్నాయని భరత్ ఆరోపించారు. సుబ్రహ్మణ్య మైదానంలో నిద్రపోతున్న వృద్ధునిపై దాడిచేసి బ్లేడ్లతో చెక్కేసారని ఆయన అన్నారు. .పక్క చెత్త శుభ్రం చేయరని, ఎక్కడ బడితే చెత్త కనిపిస్తోందని, వీధి దీపాలు వెలగవని, భరత్ విమర్శించారు.

## భోగాపురం విమానాశ్రయ రహదారి పనులు వేగవంతం చేయాలి

- వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆదేశం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 :**విశాఖ నగర అభివృద్ధికి కీలకమైన బృహత్తర ప్రణాళిక రహదారుల పనులు వేగవంతం చేయాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అధికారులను, గుత్తేదారులను ఆదేశిం చారు. వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ఈ రోజు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయ న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు మరియు మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ భోగాపురం అంతర్జాతీ య విమానాశ్రయాన్ని అనుసంధానించే రహదా రులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.
నిర్దేశించిన కాలపరిమితిలోనే పనులను పూర్తి చేసి భోగాపురం విమానాశ్రయాన్ని ప్రజల విని యోగానికి అందుబాటులోకి తేవాలని సూచిం చారు. జివిఎంసీతో సమన్వయం చేస్తూ, టిడీ ఆర్ లబ్ధిదారులకు సత్వరంగా చెల్లింపులు చేయాలని, అలాగే క్లియర్‌గా ఉన్న ప్రాంతాల్లో పెగ్ మార్కింగ్ పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు.
అటవీ శాఖ పరిధిలో ఉన్న భూములపై రహ దారి పనులకు సంబంధించి అనుమతులు త్వరగా లభించేలా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తామని చైర్మన్ తెలిపారు. నాణ్యత విషయంలో ఎటువంటి రాజీకి తావు ఇవ్వకుండా పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు హెచ్చరిక జారీ చేశారు.
ఈ సమావేశంలో వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వా హక ఇంజనీర్లు రామరాజు, రాంబాబు, సుధీర్, వరుణ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు బండారు వీరభద్రరావుకు పదోన్నతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గిరిజన సహకార సంస్థలో గోడౌన్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న బండారు వీరభద్రరావుకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. తన విధుల్లో నిజాయితీగా, అంకితభావంతో సేవలందించినందుకు గిరిజన సహకార సంస్థ ఎండీ కల్పనకుమారి ఈ పదోన్నతి మంజూరు చేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ, “నా సేవలను గుర్తించి పదోన్నతి ఇచ్చిన సంస్థకు కృతజ్ఞతలు. అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు, పదోన్నతులు సహజంగానే వస్తాయి” అని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జిసిసి సిబ్బంది మరియు పలువురు ఆయనను అభినందించారు.

## గూడెం కొత్త వీధిలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం



**అల్లూరి జిల్లా,పెన్ పవర్,గూడెం కొత్త వీధి,అక్టోబర్ 15:**అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన కీర్తిశేషులు అమ్మవారి దారకొండ మాజీ సర్పంచ్ మురళి, నీలకంఠం, దేవరపల్లి పంచాయతీ యువ నాయకుడు కిలో గోపాల్ ల జ్ఞాపకార్థంగా పూజారిపాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలే కళ్యాణి, గూడెం కొత్త వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, పలువురు టిడిపి మరియు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## గూగుల్ తో విశాఖ అభివృద్ధి గంటా రవితేజ నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ





**బిమిలి,పెన్ పవర్, అక్టోబర్ 15 :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో నగరం, రాష్ట్రం అభివృద్ధికి కొత్త పుటపుటలుగా మారుతుందని భీమిలి ఎమ్మెల్యే కుమారుడు, టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ తెలిపారు. బుధవారం ఆయన ఆనందపురం జంక్షన్ నుంచి తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ ప్రాంతం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సభలో మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ఒక్క విశాఖ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. రాబోయే రోజుల్లో 1.88 లక్షల యువతకు ఉపా ధి అవకాశాలు కల్పిస్తుంది, అని వివరించారు.

గ్లోబల్ స్థాయి ప్రాజెక్ట్

రవితేజ మాట్లాడుతూ, రూ. 87,000 కోట్లు పెట్టుబడితో 1 గిగా బైట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ నిర్మాణం విశాఖను ప్రపంచంలోనే గుర్తింపు పొందే నగరంగా మార్చబోతోంది. ఇది రావడానికి కారణం సీఎం చంద్రబాబు నాయు డు బ్రాండ్. ప్రాజెక్ట్ కోసం ఐటీ మంత్రి నారా లోకేష్, ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలకు విశాఖ ప్రజల తరఫున కృతజ్ఞతలు. బైక్ ర్యాలీ ఘట్టాలు

ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రారంభమైన ర్యాలీ ఆనందపురం, భీమిలి రూరల్, పద్మనాభం మండలాలను, 1 నుంచి 8, 98వ వార్డులను కలుపుతూ 7 కిమీ దూరం సాగింది.

సీఎం, ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకం

ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. పాల్గొన్న వారు “థాంక్యూ సర్” అంటూ ప్లాకార్డులు ఎత్తి నినాదాలు చేశారు. భారీ బాణా సంచాలతో ఉల్లాసం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కూటమి నేతలు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతే ఆరోగ్య రక్షణకు మూలం

- విశాఖ జిల్లా పరిషత్ సందేశం
- అంతర్జాతీయ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 :**
అంతర్జాతీయ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. “పరిశుభ్రమైన చేతులు ఇంకా ఎందుకు ముఖ్యం” అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు చేతి పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.
జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణమూర్తి మాట్లాడుతూ, చేతులు కడుక్కోవడం కేవలం ఒక ఆచారం కాకుండా రోజువారీ జీవితంలో తప్పనిసరి అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. మన సమాజ ఆరోగ్యం మరియు శ్రేయస్సు పరిశుభ్రత పట్ల మన నిబద్ధతపై ఆధారపడి ఉంటుంది. ఈ సందేశం ప్రతి ఇంటికి, పాఠశాలకు, కార్యాలయానికి చేరేలా చర్యలు తీసుకుంటాం” అని ఆయన తెలిపారు.
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య ఆర్డబ్ల్యూఎస్ %డ% ఎస్ శాఖ ఆధ్వర్యంలో సరైన విధంగా చేతులు కడుక్కునే విధానంపై ఆచరణాత్మక ప్రదర్శన జరిగింది. పర్యవేక్షక ఇంజనీర్ ఎ.ఎస్.ఎ. రామస్వామి స్వయంగా డబ్ల్యూహెచ్ఓ సూచించిన ఆరు దశల్లో చేతులు కడుక్కునే విధానాన్ని ప్రదర్శించారు. అరచేతు లు, వేళ్ళ మధ్య భాగం, గోళ్ల కింద భాగాలను పూర్తిగా శుభ్రం చేయడం, కనీసం 20 సెకన్లు సబ్బుతో రుద్దడం ఎంత ముఖ్యమో వివరిం చారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ రామస్వామి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిశుభ్రత సాధ్యమయ్యేలా నీటి సరఫరా మరియు పారిశుధ్య మౌలిక వసతులను విస్తరిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యని ర్వాహణాధికారి కె. రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారులు ఎం.వి.ఎ. శ్రీనివాసరావు విశాఖపట్నం, సందీప్ అనకాపల్లి, సంఘనాయకులు ఎస్. సత్తిబాబు, పి.వి.వి.యన్. మూర్తి, ఎ. మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.
పాల్గొన్న అధికారులు, సిబ్బంది అందరూ చేతుల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించ డంలో భాగస్వాములవుతామని, అన్ని మండల ప్రజా పరిషత్‌లు మరియు గ్రామ సచివాలయా ల్లో చేతులు కడుక్కునే సౌకర్యాలు అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమం చివరలో హాజరైన వారందరూ “ఆరోగ్యకరమైన సమాజం కోసం పరిశుభ్ర మైన చేతులే మొదటి అడుగు” అనే ప్రతిజ్ఞ తీసుకున్నారు.

# కూటమి నాయకుల ఘన ర్యాలీ

**పద్మనాభం నుంచి భారీ బైక్ ర్యాలీ**

**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 15. :**పద్మనాభం: మండలంలోని 22 గ్రామ పంచాయతీల నుండి జనసేన, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలు బుధవా రం భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఆనందపురం మండలం తొర్లవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఆమోదం పొందిన సందర్భా న్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వేడుకకు పద్మనాభం మండల నుంచి వాహనాలపై కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తూ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గ్రామాలనుంచి వచ్చిన కార్యకర్తల ఉత్సాహం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# కుల్దీప్ ఏడు స్థానాలు ముందుకు.. అగ్ర స్థానంలోనే బుమ్రా.. టాప్-5లోకి జైశ్వాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ బుధవారం (అక్టోబర్ 15) ప్రకటించిన లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ లో టీమిండియా ప్లేయర్స్ మెరుగైన స్థానాల్లో నిలిచారు. ఇటీవలే వెస్టిండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో అదరగొట్టిన టీమిండియా ప్లేయర్స్ ర్యాంకింగ్స్ లో మంచి ఫలితాలను రాబట్టారు. విండీస్ తో సిరీస్ కు ముందు ఏడో స్థానంలో ఉన్న జైశ్వాల్.. ఐదో ర్యాంక్ కు చేరుకున్నాడు. విండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 219 పరుగులు చేసి ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో టెస్టులో జైశ్వాల్ 175 పరుగులతో చెలరేగాడు.

ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ అగ్ర స్థానంలోనే కొనసాగుతున్నాడు. బ్రూక్, విలియంసన్, స్మిత్ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. వెస్టిండీస్ సిరీస్ ఆడకపోయినా పంత్ 8 వ ర్యాంక్ లో కొనసాగుతున్నాడు. గిల్ 13 వ స్థానంలో ఉండగా.. రాహుల్ రెండు ర్యాంక్ లు మెరుగుపర్చుకొని 33 వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ లో బుమ్రా టాప్ ర్యాంకు నిలబెట్టుకున్నాడు. బుమ్రా మినహాయిస్తే టీమిండియా బౌలర్లు ఎవరూ టాప్-10 లో స్థానం దక్కించుకోలేకపోయారు. విండీస్ తో జరిగిన సిరీస్ లో తన స్పిన్ మ్యాజిక్ తో రాణించిన కుల్దీప్ యాదవ్ ఏడు ర్యాంక్ లు ఎగబాకి 14 వ స్థానానికి చేరుకున్నాడు.

ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ 12 ర్యాంక్ లో ఉన్నాడు. రబడా, హెన్రీ, కమ్మిన్స్, హేజాల్ వుడ్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. జడేజా ఒక స్థానం దిగజారి 18 ర్యాంక్ తో సరిపెట్టుకున్నాడు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఎవరికి అందనంత దూరంలో అగ్ర స్థానంలో ఉన్నాడు. మెహదీ హసన్ మిరాజ్, స్టోక్స్, ముల్డర్, కమ్మిన్స్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. టెస్ట్ టీం ర్యాంకింగ్స్ లో ఆస్ట్రేలియా టాప్ లో ఉంది. సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉంటే.. ఇండియా నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

# కమర్షియల్ కాంట్రాక్ట్ రిజెక్ట్ చేసిన కోహ్లీ.. RCB ని వీడుతున్నాడా.. లేక IPL కు గుడ్ బై చెబుతాడా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** కింగ్ కోహ్లీ ఆర్సీబీ కమర్షియల్ కాంట్రాక్ట్ రిజెక్ట్ చేయడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఇప్పటికే టెస్టులు, టీ20 లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. అటు వన్డే కెరీర్ అగమ్యగోచరంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. వచ్చే వరల్డ్ కప్ ఆడతాడా లేదా బీసీసీఐ పక్కన పెడుతుందా అనే చర్చలు నడుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లీ తన కాంట్రాక్ట్ రిజెక్ట్ చేయడం టాక్ ఆఫ్ ద క్రికెట్ వరల్డ్ గా మారింది.

ఐపీఎల్ హిస్టరీలో ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్న కొద్ది మంది ప్లేయర్లలో కోహ్లీ ఒకరు. మొదటి నుంచీ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) కి ఆడుతున్నాడు. నెక్ట్స్ ఐపీఎల్ కోసం ఆక్షన్ దగ్గరపడుతున్న టైమ్ లో కోహ్లీ నిర్ణయంపై ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆర్సీబీని వీడుతున్నాడా.. అనే డౌట్స్ ఇప్పుడు సోషల్ మీడియలో చక్కర్లు కొడుతున్నాయి.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ టాపిక్ పై మహమ్మద్ కైఫ్ క్లారిటీ ఇచ్చాడు. బెంగళూరు ఫ్రాంచైజీ కి ఆడటానికి కోహ్లీ కట్టుబడి ఉన్నాడని కైఫ్ తెలిపాడు. అదే విధంగా కొత్త కాంట్రాక్ట్ పై సంతకం చేయలేదని కూడా చెప్పాడు. కోహ్లీ ఫస్ట్ అండ్ లాస్ట్ మ్యాచ్ బెంగళూరుకే ఆడతానని ప్రామిస్ చేశాడు. అదే మాట మీద ఉంటాడు.. అని ఇన్ స్టాలో వీడియో పోస్ట్ చేశాడు కైఫ్. ఆర్సీబీ కాంట్రాక్ట్ కు సైన్ చేయకపోవడానికి కారణం చెప్పాడు కైఫ్. త్వరలో ఆర్సీబీ ఫ్రాంచైజ్ మారుతోందని.. కొత్త ఫ్రాంచైజ్ వచ్చిన తర్వాత .. అన్ని చర్చల తర్వాత కొత్త కాంట్రాక్ట్ ఉంటుందని తెలిపాడు. అందుకోసమే కోహ్లీ వెయిట్ చేస్తున్నట్లు కైఫ్ వివరణ ఇచ్చాడు.

# ఇది కదా రోకో బాండ్ అంటే: కోహ్లీని చూడగానే రోహిత్ ఎమోషనల్.. స్పెషల్ విష్ అదిరిపోయిందిగా!



**హైదరాబాద్ పెన్ పవర్:** అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరగబోయే వైట్ బాల్ సిరీస్ సవాలుకు టీమిండియా సిద్ధమవుతోంది. మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న ఈ మెగా సిరీస్ కు భారత జట్టు బుధవారం (అక్టోబర్ 15) ఆస్ట్రేలియాకు బయలుదేరింది. బుధవారం (అక్టోబర్ 19) ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి టీమిండియా మొదటి బ్యాచ్ చేరుకుంది. భారత ఆటగాళ్లను చూసేందుకు ఫ్యాన్స్ ఎయిర్ పోర్ట్ దగ్గర గుంపులుగా వచ్చారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తో పాటు ఇతర కోచింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం బయలుదేరనున్నారు.విమాశ్రమానికి చేరుకోవడానికి ముందు భారత ఆటగాళ్లు బస్సు ఎక్కుతున్న జట్టు వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. ఈ వీడియోలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయినట్టు కనిపిస్తోంది. రోహిత్ కంటే ముందే కోహ్లీ బస్ లో కూర్చుకున్నాడు. బస్ ఎక్కే ముందు కోహ్లీని చూస్తూ రోహిత్ తన స్పెషల్ గా నమస్కారం చేశాడు. బస్ లోపలి వెళ్లిన తర్వాత హగ్ ఇచ్చాడు. అంతకముందు టీమిండియా నయా కెప్టెన్ శుభమాన్ గిల్ ను రోహిత్ హగ్ చేసుకున్నాడు. ఈ వీడియోలో రోహిత్ సహచర ప్లేయర్లతో కలిసిపోయిన విధానం ముచ్చటగొలిపే విధంగా అనిపిస్తుంది. సోషల్ మీడియాలో బీసీసీఐ షేర్ చేసిన ఈ వీడియో వైరల్ అవుతోంది. రెండు బ్యాచ్ లుగా టీమిండియా ఆసీస్ లో అడుగుపెట్టనుంది. ఇందులో భాగంగా మొదటి బ్యాచ్ ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది.

టీమిండియా వెళ్లబోయే తొలి బ్యాచ్ లో విరాట్ కోహ్లీ ముందు వరుసలో కనిపించాడు. ఆ తర్వాత రోహిత్ శర్మ, నయా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, హర్షిత్ రాణా, శ్రేయాస్ అయ్యర్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నారు. రెండు బ్యాచ్‌లలో ఆటగాళ్లను పంపాలని బీసీసీఐ నిర్ణయించింది. రెండో బ్యాచ్ ఈ రోజు సాయంత్రం లేదా రేపు ఉదయం బయలుదేరే అవకాశం ఉంది. కోహ్లీ, రోహిత్ శర్మ ఏడు నెలల తర్వాత గ్రౌండ్ లో కనిపించనుండడంతో ఈ సిరీస్ కు వీరిద్దరూ ప్రధాన ఆకర్షణగా మారనున్నారు.

**అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో సిరీస్:**

2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ లలో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.

**ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు భారత వన్డే జట్టు :**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్),
నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ , హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ధృవ్ జురెల్, యశస్వి జైశ్వాల్

# అదిరిపోయే రేంజ్ లో రాజు గారి కంబ్యాక్





దిల్ రాజు. తెలుగు రాష్ట్రాల్లో ఈయన తెలియని వారు లేరు. డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ ను మొదలుపెట్టిన ఆయన తర్వాత నిర్మాతగా మారి, గత కొంతకాలంగా టాలీవుడ్ లోని అగ్ర నిర్మాతల్లో ఒకరిగా రాణిస్తున్నారు. దిల్ రాజు నుంచి సినిమా వస్తుందంటే ఆ సినిమా మ్యాగ్జిమమ్ హిట్ అనే పేరును సంపాదించుకున్నారు. ఆయన జడ్జిమెంట్‌కు అంత వాల్యూ ఉండేది.

**గత కొన్నాళ్లుగా పెద్దగా లక్ లేదు**

కానీ కొన్నాళ్లుగా దిల్ రాజు బ్యానర్ నుంచి వచ్చిన సినిమాలు అనుకున్న స్థాయి సక్సెస్ అందుకోవడం లేదు. రీసెంట్ టైమ్స్ లో సంక్రాంతికి వస్తున్నాం తప్పించి ఆయనకు, ఆయన బ్యానర్ కు సాలిడ్ హిట్ అనేది లేదు. ఆయనేం చేసినా పెద్దగా కలిసి రావడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా దిల్ రాజు కూడా సభా ముఖంగా ఒప్పుకుంటున్నారు.

**ఓజి కొత్త ఎనర్జీని ఇచ్చింది**

అయితే రీసెంట్ గా పవన్ కళ్యాణ్ ఓజి సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసి మళ్లీ మంచి సక్సెస్ ను అందుకున్న దిల్ రాజు, ఆ సినిమా తనకు కొత్త ఎనర్జీని ఇచ్చిందని కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ ఎనర్జీతోనే దిల్ రాజు ఇప్పుడు వరుస సినిమాలను లైన్ లో పెడుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఈసారి దిల్ రాజు లైన్ లో పెడుతుంది కేవలం తెలుగు ప్రాజెక్టులు మాత్రమే కాదు, వివిధ ఇండస్ట్రీల నుంచి స్టార్ హీరోలతో రాజు గారు సినిమాలు చేయబోతున్నారని తెలుస్తోంది.

**మరోసారి రిస్క్ చేస్తున్న దిల్ రాజు**

తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాలను తీయాలని ప్రయత్నిస్తున్న దిల్ రాజు, కోలీవుడ్ లో అజిత్ తో సినిమా తీయాలని చూస్తున్నారట. అవి మాత్రమే కాకుండా బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ తో సంక్రాంతికి వస్తున్నాంను రీమేక్ చేయడంతో పాటూ, సల్మాన్ ఖాన్ తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో జెర్సీ, హిట్ ది ఫస్ట్ కేస్ సినిమాలతో నిర్మాతగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి ఆ సినిమాలతో డిజప్పాయింట్ అయిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి బాలీవుడ్ వైపు కన్నేశారని, ఈసారి ఎలాగైనా అక్కడ సక్సెస్ అందుకోవాలని దిల్ రాజు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈసారైనా రాజు గారి రిస్క్ కు తగ్గ ఫలితం వస్తుందేమో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com